Follow: @ANNTELUGU
20-06-2026

# మహా పత్రిక

ANN తెలుగు

శనివారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 169 పేజీలు-08 వెల-రూ.1

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



కార్పొరేట్ ఆఫీస్ ను ప్రారంభిస్తున్న చైర్మన్ కైలా శ్రీనివాస్

## ఫార్మ్ ల్యాండ్ ముసుగులో శ్రీకారం నయా దందా

**'ఐకానిక్' 'ఆయుష్మాన్ భవ్, వెంచర్ల లో అనుమతులు నిల్ అమ్మకాలు ఫుల్ '**

- లక్షల్లో స్టాంపుడ్యూటీ, నాలా ఎగవేత
- అధికారుల అండతో ఆగని అక్రమ రిజిస్ట్రేషన్ల పర్వం
- ప్రభుత్వ ఖజానాకి భారీ గండి
- అంతా ఆ తహసీల్దార్ల కనుసన్నల్లోనే !
- నిద్రమత్తులో డి పి ఒ, డి ఎల్ పి ఓ!
- శ్రీకారం' అక్రమ సంపాదనలపై 'ఐటీ' నజర్ !
- ఏసీబీ అధికారులు ఓ సారి నారాయణఖేడ్ మీద నిఘా పెట్టండి ?
- కొనుగోలుదారులు రోడ్డున పడితే గానీ జిల్లా కలెక్టర్ స్పందిచరా !

02

టాప్ న్యూస్

## అమెరికా- ఇరాన్ చర్చల్లో ప్రతిష్ఠంభన

- లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి ఎఫెక్ట్
- పశ్చిమాసియాలో మళ్ళీ ఉద్రిక్తతలు





02

## అల్లు అర్జున్‌కు షాక్

- తొక్కిసలాట కేసులో హైకోర్టు సమన్లు
- సోమవారం విచారణకు హాజరు కావాలని ఆదేశం





02

జీహెచ్ఎంసీ పరిధిలో 200

## మరోసారి పెరగనున్న డివిజన్లు

సైబరాబాద్‌లో 100, మల్కాజ్ గిరిలో 100




02



## రాహుల్ గాంధీ కాబోయే ప్రధాని

- డాక్టర్ సెల్ రక్తదాన శిబిరంలో టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

03

# లోన్ రాకుంటే.. టేకోవర్‌పై యూటర్న్?



**ఆధీనంలోకి తీసుకున్నాక ఆర్థిక సమస్యలతో పరేషాన్**






- కేంద్రం సహకరించకపోవడంతో ఫలించని సీఎం రేవంత్ రెడ్డి వ్యూహం
- ఇప్పటికే రూ.6,598 కోట్ల పీకల్లోతు నష్టాల్లో కొనసాగుతున్న 'హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ'
- ప్రతి నెలా రూ.550 కోట్ల పైచిలుకు నిర్వహణ భారం, ఆదాయం అందులో సగం మాత్రమే
- ఇప్పుడున్న ఆర్థిక ఇబ్బందుల్లో ప్రభుత్వ రంగంలో నిర్వహణ అసాధ్యమంటున్న నిపుణులు
- మరో ప్రైవేట్ సంస్థకు 'మెట్రో' రాష్ట్ర సర్కారు యోచన..
- ఇప్పుడున్న మొదటి దశ, రాబోయే రెండో దశ కూడా..
- 'పీపీపీ మోడ్'లోనే అప్పగించే దిశగా అంతర్గతంగా కొనసాగుతున్న చర్యలు
- మొదటి దశ మెట్రో రైలు ప్రాజెక్టు ఆస్తుల విలువ సరాసరిగా రూ.30వేల కోట్ల పైమాటే..
- రెండో దశ రూ.43వేల కోట్ల అంచనా వ్యయంలో 10 శాతం మాత్రమే రాష్ట్ర వాటా
- సహకరించని కేంద్రానికి సవాలుగా సొంత వ్యూహం
- సీఎం రేవంత్ ఆదేశాలతో ప్రత్యామ్నాయ కార్యాచరణపై కసరత్తు చేస్తున్న అధికారులు

(రాజేష్ జైన్ నిడార్కర్)

కేంద్ర ప్రభుత్వంతో సఖ్యత లేని కారణంగా రేవంత్ సర్కారు వ్యూహాలు ఒక్కొక్కటిగా బెడిసికొడుతున్నాయి. అత్యంత ప్రధానమైన హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశ ప్రాజెక్టు 'టేకోవర్' ప్రక్రియ తాత్కాలికంగా స్తంభించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదన మేరకు ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్సీ) మంజూరు చేసిన రూ.13,600 కోట్ల రుణాన్ని సాంకేతిక కారణాలతో కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో ఇప్పటికే కుదుర్చుకున్న ఎంవోయూ ప్రకారం ఎల్అండ్‌టీ సంస్థలకు నిధులు చెల్లించేందుకు మార్గం తోచక అయోమయం నెలకొంది. నిబంధనల ప్రకారం మే నెలాఖరుతో సంస్థ నిర్వహణ కాలపరిమితి ముగిసింది. జూన్ 1 నుంచి ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగుతోంది. నిధుల చెల్లింపునకు మిగతా 2వ పేజీలో

# గాంధీ సరోవర్‌కు రక్షణశాఖ గ్రీన్ సిగ్నల్

గాంధీ సరోవర్‌కు రక్షణశాఖ గ్రీన్ సిగ్నల్ రాజ్ నాథ్ కు థ్యాంక్స్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇక మూసీ ముందుకే





**హైదరాబాద్, మహా :** గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణశాఖ గ్రీన్ సిగ్నల్ లభించింది. గోల్కొండ ఆర్టిలరీ సెంటర్ పరిధిలోని 83.818 ఎకరాల రక్షణ శాఖ భూమిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు, సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. రక్షణ మంత్రిత్వ శాఖ సహకారానికి తెలంగాణ ప్రభుత్వం తరుపున ధన్యవాదాలని పేర్కొన్నారు.మూసీ పునరుజ్జీవనంలో గాంధీ సరోవర్ ప్రాజెక్టు కీలక మైలురాయిగా భావిస్తున్నామని .మూసీ పరివాహక ప్రాంతాన్ని సాంస్కృతిక ప్రజా వారసత్వ ఆస్తిగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తేల్చిచెప్పారు.

**150 మీటర్ల ఎత్తులో గాంధీ విగ్రహం**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా హైదరాబాద్‌లోని బాపూఘాట్ (ఈసీ, మూసీ నదుల సంగమ ప్రాంతం) వద్ద 'గాంధీ సరోవర్' ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా బాపూఘాట్ వద్ద సుమారు 150 మీటర్ల ఎత్తులో మహాత్మా గాంధీ భారీ విగ్రహం, మ్యూజియం, లండన్ ఐ తరహా రాట్నం, సైక్లింగ్ ట్రాక్‌లు, బోటింగ్ సదుపాయంతో పాటు పలు పర్యాటక ఆకర్షణలు అభివృద్ధి చేస్తున్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన డిజైనింగ్, డీపీఆర్ ఇదివరకే సిద్ధమయ్యాయి. ఇపుడు పనుల నిర్వహణకు రక్షణ శాఖఅనుమతులు మంజూరు చేసింది. గోల్కొండ ఆర్టిలరీ సెంటర్ పరిధిలోని 83.818 ఎకరాల రక్షణ శాఖ భూమిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ భూమికి ఈ కీలకమైన క్లియరెన్స్ లభించడంతో బాపూఘాట్ వద్ద ప్రాజెక్టు నిర్మాణ పనులు మరింత వేగవంతం కానున్నాయి. దీంతో ఇక మూసీ ప్రాజెక్టు ముందడుగు పడినట్లే.



## మణికొండలో..తెలంగాణ జనసేన కార్యాలయం

**ప్రారంభించిన పవన్ కల్యాణ్**

**మణికొండ, మహా :** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మణికొండలో జనసేన కొత్త కార్యాలయాన్ని ప్రారంభించారు. గత కొద్ది రోజులుగా తెలంగాణ రాజకీయాలపై ప్రత్యేక దృష్టిసారించిన ఆయన.. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సొంతంగా పోటీ చేసేందుకు సిద్ధం అవుతున్నారు. ఇందులో భాగంగానే హైదరాబాద్‌లోని మణికొండలో జనసేన పార్టీ తెలంగాణ నూతన రాష్ట్ర కార్యాలయాన్ని జనసేనాని పవన్ కల్యాణ్ తన చేతుల మీదుగా అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పార్టీ ముఖ్య నాయకులు, పీఏసీ సభ్యులు, భారీ సంఖ్యలో తరలివచ్చిన జనసైనికులు, వీరమహిళలతో మణికొండ ప్రాంతం మొత్తం సందడిగా మారింది.



## సాయికృష్ణ కుటుంబానికి చంద్రబాబు భరోసా

- అదృశ్యంపై ఉన్నతస్థాయి దర్యాప్తు.

02




## విద్యాశాఖను వికాసం వైపు నడిపిస్తున్నాం

- పాఠశాల విద్యార్థులకు 22 వస్తువులతో కిట్లు పంపిణీ
- విద్యాశాఖ వికాసానికి ప్రభుత్వం కట్టుబాటు
- విద్యకు బడ్జెట్‌లో 8.5 శాతం కేటాయింపు
- భావితరాల భవిష్యత్తుకు భారీ పెట్టుబడులు : సీఎం రేవంత్‌రెడ్డి

03




## అమరావతి అభివృద్ధిపై చంద్రబాబు సమీక్ష

- సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో రాజధాని పనులపై ఆదేశాలు

02

## కరీంనగర్ జిల్లాలో ప్రజా పాలన జయకేతనం

- ప్రజా ప్రతినిధులు అధికారుల సమన్వయంతో సక్సెస్
- గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు... విజయవంతమైన కార్యాచరణ..

02

## అన్నవరం సత్యదేవుని ఆదాయం కోట్లలో.. భక్తులపై భారం ఏల?

- రూ.157 కోట్లకు పైగా ఆదాయం అంచనా.
- అయినా పెరుగుతున్న రుసుములు, పారదర్శకతపై ప్రశ్నలు
- శాశ్వత ఈవో లేకపోవడం, రాజకీయ మర్యాదల ఖర్చులు, పరిపాలనపై విమర్శలు

03







# అమెరికా ఇరాన్ చర్చల్లో ప్రతిష్ఠంభన

- లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి ఎఫెక్ట్
- పశ్చిమాసియాలో మళ్ళీ ఉద్రిక్తతలు

**మహా** : ఇరాన్‌తో కుదిరిన శాంతి ఒప్పందంలోని సాంకేతిక అంశాలపై చర్చించేందుకు స్విట్జర్లాండ్ వెళ్లాల్సిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన పర్యటనను వాయిదా వేశారు. ఏర్పాట్లకు సంబంధించిన సమస్యల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు శ్వేతసౌధం వెల్లడించింది. మరోవైపు లెబనాన్ పై ఇజ్రాయిల్ దాడుల ఎఫెక్ట్ దీనిపై ఉందన్న ప్రచారం జరుగుతోంది. అమెరికాఇరాన్ మధ్య కుదిరిన 14 అంశాల అవగాహన ఒప్పందం అమలుకు సంబంధించిన సాంకేతిక అంశాలను ఖరారు చేయడమే లక్ష్యంగా శుక్రవారం స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఈ చర్చలు జరగాల్సి ఉంది. అయితే ప్రయాణంపై వాన్స్ సందేహాలు వ్యక్తం చేయడంతో సమావేశం తేదీ ఇంకా ఖరారు కాలేదని ఇరాన్ ప్రతినిధులు తెలిపారు. గురువారం వైట్ హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో జేడీ వాన్స్ మాట్లాడుతూ, ఇరాన్‌తో కుదిరిన శాంతి ఒప్పందంలోని తొలి దశ అమలుకు అమెరికా పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. అవగాహన ఒప్పందంలో పేర్కొన్న 60 రోజుల గడువు గురువారం నుంచే ప్రారంభమైందని చెప్పారు. ఈ కాలంలో ఇరుపక్షాలు అణు కార్యక్రమం, ఆంక్షల సడలింపు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై సాంకేతిక స్థాయిలో చర్చలు జరపనున్నట్లు తెలిపారు. ఇరాన్‌కు సంబంధించి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రూపొందించిన శాంతి ప్రణాళిక ఇప్పటికే అమెరికా ప్రజలకు ప్రయోజనాలు అందిస్తోందని వాన్స్ పేర్కొన్నారు. హర్మూజ్ జలసంధి గుండా ఒక్క రోజులోనే 1.25 కోట్ల బ్యారెళ్ల చమురు రవాణా జరిగిందని, ఇది ఘర్షణ ప్రారంభమైన తర్వాత అత్యధికమని చెప్పారు. చమురు ధరలు దాదాపు యుద్ధానికి ముందు స్థాయికి చేరుకున్నాయని, అమెరికాలో గ్యాసోలిన్ ధరలు కూడా గ్యాలన్‌కు 4 డాలర్ల కంటే దిగువకు పడిపోయాయని వివరించారు.

**లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి**

అమెరికా ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిన కొన్ని గంటలకే లెబనాన్‌పై ఇజ్రాయెల్ పెద్ద ఎత్తున దాడులు చేసింది. దక్షిణ లెనాన్‌లోని నబతియే జిల్లాలో అర్ధరాత్రి IDF జరిపిన వైమానిక, రాకెట్ దాడుల్లో 16మంది మృతి చెందారు. కొందరు గాయపడటం లేదా గల్లంతయ్యారు. అనేక నివాసాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ ఈ దాడులు చేసినట్లు అంతర్జాతీయ వార్తా ఏజెన్సీలు తెలిపాయి. ఈ ప్రాంతంలో ఇజ్రాయెల్ సేనలు జరిపిన అతిపెద్ద దాడుల్లో ఇదొకటని పేర్కొన్నాయి. నబాతియే నగరంతోపాటు కఫర్ జౌజ్, కఫర్ రెమాన్, జెబ్డైన్ చుట్టుపక్కల అనేక పట్టణాల్లో ఈ దాడులు జరిగినట్లు అంతర్జాతీయ వార్త ఏజెన్సీలు తెలిపాయి. ఆ తర్వాత వరుస వైమానిక దాడులు కఫర్ టిబ్నిట్, రేహాన్ వంటి ఎత్తైన ప్రాంతాల్లో జరిగినట్లు తెలిపాయి. ఇజ్రాయెల్ జరిపిన ఈ దాడుల కారణంగానే అమెరికాఇరాన్ మధ్య జెనీవాలో శుక్రవారం జరగాల్సిన చర్చలు వాయిదా పడినట్లుగా భావిస్తున్నారు. ఫలితంగా పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# జీహెచ్ఎంసీ పరిధిలో 200

**హైదరాబాద్, మహా :** ఓఆర్ఆర్ పరిధిలోని మూడు కార్పొరేషన్లలో మరోసారి డివిజన్ల పునర్విభజన కు రంగం సిద్ధమైంది. గతంలో ఉన్న జీహెచ్ఎంసీలో ఓఆర్ఆర్ పరిధిలోని 27 నగరపాలక, పురపాలక సంస్థలను కలిపి మార్చి నెలలో మూడు కార్పొరేషన్లుగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మార్పులు, చేర్పుల అనంతరం ఏర్పడిన జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ), సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ)ల పరిధిలో మరోసారి డివిజన్ల పునర్విభజన చేశాకే ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి మున్సిపల్ అధికార యంత్రాంగం కసరత్తు ప్రారంభించినట్లు తెలిసింది. తొలుత జీహెచ్ఎంసీకి మాత్రమే ఎన్నికలను నిర్వహించే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. జీహెచ్ఎంసీ పాలక వర్గం గడువు ఫిబ్రవరితో ముగిసిన నేపథ్యంలో ప్రస్తుతం ప్రత్యేకాధికారి జయేశ్ రంజన్ పాలనలో ఉంది. పాత బస్తీ నియోజకవర్గాలు కాకుండా బయటి ప్రాంతంలో ఉన్న నియోజకవర్గాల్లో మరిన్ని డివిజన్లను కలిపి కొత్త డివిజన్లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. 200 డివిజన్లలో 101 గెలిచిన పార్టీకి చెందిన వ్యక్తే మేయర్ పీఠంపై ఆసీనులవుతారు. దీన్ని పరిగణలోకి తీసుకుని డివిజన్ల పునర్వ్యవస్థీకరణ జరుగుతుందని రాజకీయంగా పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. తొలుత జీహెచ్ఎంసీకి నిర్వహించాక సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించాలని ఆలోచిస్తున్నట్లు తెలిసింది.

# కరీంనగర్ జిల్లాలో ప్రజా పాలన జయకేతనం

**కరీంనగర్ మహా :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కరీంనగర్ జిల్లాలో విజయవంతంగా పూర్తై సమగ్ర అభివృద్ధికి కొత్త దిశను చూపింది. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజులపాటు నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకొచ్చింది. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పారదర్శక పాలనకు ఈ కార్యక్రమం వేదికగా నిలిచింది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాయకత్వంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యాయి. పరిశుభ్రత, ఫైళ్ల పరిష్కారం, రోడ్డు భద్రత, వ్యవసాయం, సంక్షేమ పథకాలు, ఆరోగ్యం, విద్య, ఉపాధి వంటి 10 ప్రధాన అంశాలపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. జిల్లాలోని 318 గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో విస్తృత పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించగా, 4,290 పెండింగ్ ఫైళ్లను పరిష్కరించారు. "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచి ప్రమాదాల నియంత్రణలో మంచి ఫలితాలు సాధించారు.

**పథకాల పరంపర**

వ్యవసాయ రంగంలో రైతు భరోసా కింద 1.93 లక్షల మంది రైతులకు రూ.143.55 కోట్లు అందించగా, రైతు బీమా ద్వారా 206 కుటుంబాలకు రూ.13.35 కోట్ల ఆర్థిక సాయం అందించారు. 319 కొనుగోలు కేంద్రాల ద్వారా భారీ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి రాష్ట్రంలోనే జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందింది. సంక్షేమ పథకాల అమలులోనూ జిల్లా ఆదర్శంగా నిలిచింది. కొత్తగా 45,920 రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్ల పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలు లబ్ధి పొందాయి. వైద్యం, విద్య రంగాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టగా, మెగా జాబ్ మేళాల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారు. ప్రభుత్వ సంకల్పం, ప్రజాప్రతినిధుల చొరవ, జిల్లా యంత్రాంగం సమర్థ నిర్వహణ, ప్రజల భాగస్వామ్యంతో కరీంనగర్ జిల్లా రాష్ట్రానికే దిక్సూచిగా నిలిచింది. ఈ 99 రోజుల ప్రగతి ప్రణాళిక ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న సమర్థ పాలనకు నిదర్శనంగా నిలిచింది.

# అమరావతి అభివృద్ధిపై చంద్రబాబు సమీక్ష



**అమరావతి, మహా** : రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ముఖ్యంగా బ్యాంక్ స్ట్రీట్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాజధానిని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో, నివాస యోగ్యమైన నగరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. సీఎం క్యాంపు కార్యాలయంలో చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజధాని అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించి, అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ప్రధానంగా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని బ్యాంక్ స్ట్రీట్ నిర్మాణ పురోగతిపై సమీక్షించారు. బ్యాంకుల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన అనుమతుల ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకూడదని చంద్రబాబు స్పష్టం చేశారు. బ్యాంక్ స్ట్రీట్‌లో కార్యాలయాల ఏర్పాటుకు 13 బ్యాంకులు ముందుకు రాగా, వాటిలో 11 సంస్థలు తమ భవన నిర్మాణ బాధ్యతలను సీపీడబ్ల్యూడీకి అప్పగించాయని అధికారులు సీఎంకు వివరించారు. ఈ నిర్మాణాలను పూర్తి సమన్వయంతో వేగంగా పూర్తి చేసేలా చూడాలని సీఆర్డీఏ అధికారులకు సూచించారు. రాజధానిలో డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి అన్నారు. ఫోన్, కేబుల్, ఇంటర్నెట్ వంటి కనెక్టివిటీ సేవల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో కృష్ణా కరకట్ట నిర్మాణం, ఉండవల్లిలో ఎల్పీఎస్ లేఅవుట్ల అభివృద్ధి, పార్కింగ్ కాంప్లెక్స్, జ్యుడీషియల్ అకాడమీ నిర్మాణం వంటి ఇతర అంశాలపై కూడా చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ వర్చువల్‌గా పాల్గొనగా, మున్సిపల్, సీఆర్డీఏ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఫార్మ్ ల్యాండ్ ముసుగులో శ్రీకారం నయా దందా

ప్రభుత్వ పన్నుల వసూళ్లలో పారదర్శకతను పెంచాల్సిన అధికారులే.. నిబంధనల ఉల్లంఘనలకు రక్షణ కవచంగా మారితే ఎలా ఉంటుందో నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితి దానికి అద్దం పడుతోంది. 'శ్రీకారం రియల్ ఎస్టేట్' సంస్థ సాగిస్తున్న 'ఐకానిక్' 'ఆయుష్మాన్ భవ, అక్రమ వెంచర్లలో లక్షలాది రూపాయల స్టాంప్‌డ్యూటీ, నాలా ఫీజులు ఎగ్గొట్టి అక్రమార్కులు కోట్లాది రూపాయల సంపదహనే ధ్యేయంగా పెట్టుకుని ఫార్మ్ ల్యాండ్ ముసుగులో నయా దందా సాగిస్తుంటే సదరు మండలాల తహసీల్దార్లు ఆ అక్రమార్కులకు రెడ్ కార్పెట్ వేస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు నయా పైసా రాకుండా.. లక్షలాది రూపాయల పన్నుల లూటీకి తెరలేపిన రియల్ కేటుగాళ్లకు స్థానిక రెవెన్యూ పెద్దల ఆశీస్సులు పుష్కలంగా లభిస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.







**స్పెషల్ టాస్క్ ఫోర్స్ :**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ రెవెన్యూ డివిజన్ సిర్గాపూర్, మనూర్ మండలాల పరిధిలో 'శ్రీకారం ఇన్ఫ్రా డెవెలపర్స్' 'ఆయుష్మాన్‌భవ' ఐకానిక్ హౌసింగ్' సంస్థల పేరిట సాగుతున్న ఫార్మ్ ల్యాండ్ దందాలో ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతుంది. నిబంధనల ప్రకారం వ్యవసాయ భూమిని ప్లాట్లుగా మార్చి అమ్మినప్పుడు ప్రభుత్వానికి భారీగా రాబడి రావాలి. కానీ ఇక్కడ అంతా తహసీల్దార్ల కనుసన్నల్లోనే అక్రమ దందా కొనసాగుతోంది. వెంచర్ నిర్వాహకులు చట్టంలోని లొసుగులను వాడుకుంటూ కమర్షియల్ విక్రయాలు జరుపుతుంటే, అధికారులు మాత్రం కళ్ళు మూసుకుని వాటిని ఫార్మ్ ల్యాండ్ (వ్యవసాయ భూమి) కింద గుంటల లెక్కన రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. సిర్గాపూర్, మనూర్ మండలాల పరిధిలో ప్రభుత్వ మార్కెట్ విలువ ప్రకారం ఎకరం వ్యవసాయ భూమి ధర కేవలం రూ. 1,50,000 మాత్రమే. కానీ వెంచర్ నిర్వాహకులు గజం ధర ఏకంగా రూ. 3,000 లకు పైగా విక్రయిస్తూ పక్కా కమర్షియల్ విక్రయాలు జరుపుతున్నారు. దీని వల్ల ప్రభుత్వానికి రావాల్సిన లక్షలాది రూపాయల స్టాంప్‌డ్యూటీ, నాలా కన్వర్షన్ ఫీజులు దారి మళ్లుతున్నాయి. ప్రభుత్వానికి రావాల్సిన చెల్లించాల్సిన 7.5% స్టాంప్‌డ్యూటీ, 3% నాలా ఫీజుల నిధులు నీళ్లపాలవుతుంటే.. అధికారుల జేబులు మాత్రం కాసుల గలగలతో నిండుతున్నాయని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

**నిద్రమత్తులో డి పి ఒ, డి ఎల్ పి ఓ! ..!**

తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామీణ పరిధిలో ఎలాంటి లేఅవుట్లు వేయాలన్నా జిల్లా పంచాయతీ అధికారుల పర్యవేక్షణ, అనుమతులు తప్పనిసరి. కానీ ఇక్కడ పంచాయతీ రాజ్ చట్టంలోని నిబంధనలు కాగితాలకే పరిమితమయ్యాయి. అనుమతులు లేని వెంచర్లలో అక్రమ విక్రయాలు, యథేచ్ఛగా సాగుతుంటే .. అటు 'డిపిఒ' గానీ, ఇటు 'డి ఎల్ పి ఓ' గానీ కన్నెత్తి చూడకపోవడం వెనుక అసలు మతలబు ఏంటని ప్రజాసంఘాలు ప్రశ్నిస్తున్నాయి. కిందిస్థాయి సిబ్బంది నుంచి పైస్థాయి అధికారుల వరకు అందుతున్న మామూళ్ల మత్తులోనే మునిగి పోయారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**'శ్రీకారం' అక్రమ సంపాదనలపై 'ఐటీ' నజర్!**

మరోవైపు గజాల లెక్కన ప్లాట్లు అమ్ముతూ.. కాగితాలపై మాత్రం వ్యవసాయ భూమి (ఫార్మ్ ల్యాండ్) గా చూపిస్తూ 'గుంటల' లెక్కన రిజిస్ట్రేషన్లు చేస్తున్న ఈ సంస్థపై ఇప్పుడు ఆదాయపు పన్ను (ఐ టి ) శాఖ దృష్టి పడినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ మార్కెట్ విలువ రూ. 1.50 లక్షలు చూపిస్తూ, తెరవెనుక కస్టమర్ల నుండి ఎకరానికి రూ. 48 లక్షల నుండి రూ. కోటికి పైగా నల్లధనం (బ్లాక్ మనీ ) వసూలు చేస్తున్న ఈ సంస్థ అంతర్గత లావాదేవీలపై ఐటీ నిఘా వర్గాలు ఆరా తీస్తున్నాయని, త్వరలోనే హైదరాబాద్ లోని జె ఎన్ టి యూ సమీపంలో గల సంస్థ కార్యాలయాలపై ఆకస్మిక దాడులు (ఐటీ రైడ్స్) జరిపి, పన్నుల ఎగవేతపై భారీ జరిమానాతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు రంగం సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

**ఏసీబీ అధికారులు ఓ సారి నారాయణఖేడ్ మీద నిఘా పెట్టండి ?**

ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన కోట్లాది రూపాయల స్టాంప్‌డ్యూటీ, నాలా ఫీజులను నిలువునా ముంచుతూ.. రియల్ మాఫియాకు రక్షణ కవచంగా మారిన నారాయణ్‌ఖేడ్ రెవెన్యూ లీలలపై అవినీతి నిరోధక శాఖ (ఏ సి బి ) తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, స్థానిక తహసీల్దార్ల కనుసన్నల్లోనే ఈ 'అక్రమ దందా' సాగుతోందని స్థానికులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.

**కొసమెరుపు:** ఒకపక్క ఇంత తీవ్రమైన ఆరోపణలు వస్తున్నా, ఐటీ నిఘా నీడలు కమ్ముకుంటున్నా.. 'శ్రీకారం' నిర్వాహకులు మాత్రం కించిత్తు భయం లేకుండా సాక్షాత్తూ ఈ శుక్రవారమే జేఎన్‌టీయూ వద్ద ఏకంగా రెండు సరికొత్త ఆఫీసులు అట్టహాసంగా ఓపెన్ చేయడం ఈ దందాలో అసలైన కొసమెరుపు! "మాకు అందాల్సిన అండదండలు మాకున్నాయి" అనే ధీమా ఉంటే తప్ప ఈ స్థాయిలో బరితెగించడం సాధ్యం కాదు. కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పందించి ఈ అక్రమాలకు బ్రేకులు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

**కలెక్టర్ ప్రతీక్ సాబ్.. ఇటు చూడండి..!**

స్థానిక యంత్రాంగం పూర్తిగా రియల్ మాఫియా గుప్పిట్లోకి వెళ్లిపోయిన తరుణంలో, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తక్షణమే స్పందించి, మనూర్ తహసీల్దార్ విష్ణు సాగర్, మరో కీలక ఉద్యోగి ఖాజా, సిర్గాపూర్ తహసీల్దార్ కిరణ్ ల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని, రియల్ ఎస్టేట్ మాఫియాకు అండగా నిలుస్తున్న అధికారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఫార్మ్‌లాండ్ ముసుగులో కమర్షియల్ విక్రయాలు చేస్తూ, అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తూ కోట్ల రూపాయల సంపాదనే ధ్యేయంగా సాగుతున్న 'శ్రీకారం' అక్రమ వెంచర్ల ('ఐకానిక్' 'ఆయుష్మాన్ భవ) విక్రయాలను, రిజిస్ట్రేషన్లను తక్షణమే నిలిపివేసి (సీజ్ చేయాలని) స్థానికులు, బాధితులు, ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# లోన్ రాకుంటే.. 'టేకోవర్'పై యూటర్న్?

( మొదటి పేజీ తరువాయి )

పెట్టిన గడువు కూడా ఈ నెల 15తో ముగిసింది. ఆలోగా రుణం వస్తుందని భావించిన సీఎం రేవంత్ రెడ్డి ఊహించని విధంగా గట్టి ఎదురుదెబ్బే తగిలింది. ప్రతి నెలా రూ.550 కోట్ల పైచిలుకు నిర్వహణ భారం ప్రభుత్వానికి మోయలేని స్థితికి చేరుకుంది. ఆదాయం చూస్తే అందులో సగం మాత్రమే కనిపిస్తోంది.

అదే సమయంలో మెట్రో టేకోవర్ సమయంలో ఆయా బ్యాంకుల నుంచి బదిలీ చేసుకున్న అప్పులపై (అసలు, వడ్డీ కలిసి) ప్రతినెలా రూ. 450 కోట్ల వరకు కిస్తీలు చెల్లించాల్సి ఉంది. ఈ తాజా పరిణామాల మధ్య రెండో దశ ప్రాజెక్టు ప్రశ్నార్థకమవుతోంది. వాస్తవానికి పెరుగుతున్న జనాభాతో హైదరాబాద్ నగర ప్రయాణికులకు మెట్రో రైలు అత్యంత కీలకమైనదిగా తయారైంది. ఇక అవశ్యమైన మెట్రో రైల్ ఫేజ్ 2 విస్తరణ ప్రాజెక్టు రాజకీయ దుమారానికి కేంద్రబిందువుగా మారింది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఆలస్యం కావడం వెనుక కేంద్ర ప్రభుత్వం, కొందరు కీలక నేతల రాజకీయ కుట్రలు ఉన్నాయంటూ చేసేదేమీ తోచక సీఎం రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేసి ప్రధాని మోడీతో కొత్త పంచాయతీకి దిగారు. నగర రవాణా ముఖచిత్రాన్ని మార్చేసి ఈ మెట్రో విస్తరణను కావాలనే అడ్డుకుంటున్నారని విమర్శలు గుప్పించడంతో మొదటి దశ టేకోవర్కు రుణమే కాదు.. రెండో ఎన్వోసీకి అవకాశమే లేకుండా పోయింది.



మెట్రో మొదటి దశను నిర్వహించిన ఎల్అండ్ సంస్థ భారీ నష్టాల కారణంగా ఫేజ్ 2 విస్తరణకు ముందుకు రాకపోవడంతో కేంద్ర ప్రభుత్వ సలహా మేరకే ఎలాంటీ నుంచి మెట్రోను తన ఆధీనంలోకి తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద రూ.1,400 కోట్ల మార్టిన్ మనీతో పాటు రూ.84 కోట్ల ప్రాసెసింగ్ ఫీజును కూడా ఐఆర్ఎఫ్సీ చెల్లించింది. ఎల్అండ్ టీ మెట్రోకు ఉన్న రూ. 13వేల 600 కోట్ల బ్యాంక్ రుణాలను క్లియర్ చేయడానికి ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఒక జపాన్ సంస్థ నుండి 4 శాతం అతితక్కువ వడ్డీకి రీఫైనాన్స్ ప్యాకేజీని ఒప్పించింది. జపాన్ సంస్థ ఇప్పటికే ఈ నిధులను ఐఆర్ఎఫ్సీకి బదిలీ చేసినా.. ఈ నెల 15 నాటికే అందాల్సిన నిధులు అనివార్య కారణాలతో నిలిచిపోయాయి. కానీ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతి పత్రాలను సమర్పించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఈ నిధుల బదిలీని నిలిపివేసింది. కేంద్ర ప్రభుత్వం 122 కిలోమీటర్ల మెట్రో ఫేజ్ 2 విస్తరణ ప్రాజెక్టులో భాగస్వామిగా ఉండటానికి ఇష్టపడక పోగా మొదటి దశ టేకోవర్కు కూడా పరోక్షంఓగా అడ్డుకుంటోందని రేవంత్ సర్కారు ఆరోపిస్తోంది.

కొత్తగా వచ్చిపడిన ఈ సమస్య కారణంగా ముందడుగు వేసి మార్కాలెక్కడా తోచడంలేదు. దేశంలో అభివృద్ధి చెందిన మెట్రోపాలిటన్ నగరాల సరసన చేరిన హైదరాబాద్లో రెండో దశ మెట్రో ప్రాజెక్టు పూర్తి చేయడాన్ని రేవంత్ రెడ్డి సర్కారు ప్రతిష్టాత్మంగా భావిస్తుండగా.. పరిణామాలు క్రమక్రమంగా ప్రతికూలంగా మారుతున్నాయి. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు ఒకప్పుడు దేశంలో ఢిల్లీ తర్వాత రెండోస్థానం దక్కించుకోగా. దివాలా తీసిన కారణంగా ప్రస్తుతం 9వ స్థానానికి పడిపోయింది. ప్రయాణికులకు సౌకర్యంగా ఉన్నా, ఆర్థికంగా మాత్రం కష్టాల్లో ఉంది. అనేక కోణాల్లో ప్రతికూలతలు వెంటాడుతున్న కారణంగా ప్రారంభం నుంచి నష్టాలు వస్తూనే ఉన్నాయి. ఒకప్పటి కరోనా లాక్ డౌన్ వల్ల రాబడి తగ్గిపోయి ఊహించనంత నష్టం వాటిల్లింది. ఆ నష్టం నుంచి కోలుకునేందుకు అనేక మార్గాలను అన్వేషించినా.. ప్రభుత్వం చేయూత అందించినా.. ఆశించిన స్థాయిలో భర్తీ కాలేదు. తీసుకున్న రుణాల వడ్డీలు కట్టలేక నష్టాలు మరింత పెరిగిపోయాయి.

హైదరాబాద్ జీవనశైలిలో ఓ భాగమైన హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు ప్రయాణీకులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తున్నప్పటికీ, ఆర్థికంగా మాత్రం తీవ్రమైన సంక్షోభంలోనే కొట్టుమిట్టాడుతోంది. ఎల్అండ్బి సంస్థ సారథ్యంలో నడుస్తున్న ఈ ప్రజా రవాణా వ్యవస్థ ప్రారంభం నుంచే నష్టాల బాటలో పయనిస్తోంది. నష్టాలు, అందుకు కారణాలపై, గతంలో పరిస్థితులపై ఇటీవల రేవంత్ సర్కారు తెప్పించుకున్న ఆర్థిక నివేదికలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. 2002425 ఆర్థిక సంవత్సరం మధ్యంతర కాలంలో హైదరాబాద్ మెట్రో రైలు ఏకంగా రూ.625 కోట్ల నష్టాన్ని చవిచూసింది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలోనూ పరిస్థితి ఏమీ మారలేదు. అప్పుడే మరో రూ.5.55 కోట్ల నష్టం వాటిల్లింది. 2017లో ప్రారంభమైన ఈ మెట్రో సేవలు గడిచిన ఏడేళ్లలో మొత్తం రూ.6,598.21 కోట్ల భారీ నష్టాన్ని నమోదు చేయడం ఆందోళన కలిగిస్తోంది.

హైదరాబాద్ నగర ప్రజల నుంచి విశేషమైన ఆదరణ పొందినప్పటికీ.. మెట్రో రైల్ ఆర్థికంగా కుదేలవ్వడానికి అనేక కారణాలు ఉన్నాయి. 202021 మధ్య ప్రపంచాన్ని వణికించిన కోవిడ్19 మహమ్మారి సమయంలో విధించిన లాక్డౌన్ కారణంగా దాదాపు ఒక సంవత్సరం పాటు మెట్రో సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ఆ సమయంలో ప్రయాణికుల రాకపోకలు పూర్తిగా స్తంభించడంతో ఆదాయం భారీగా పడిపోయింది. మరోవైపు.. మెట్రో ప్రాజెక్ట్ కోసం తీసుకున్న భారీ రుణాల చెల్లింపుల భారం సంస్థపై తీవ్రంగా పడింది. వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి తీసుకున్న రుణాలకు అధిక వడ్డీలు చెల్లించాల్సి రావడంతో ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. ఈ అంశాలన్నీ కలిసి మెట్రోకు నష్టాలు వేల కోట్లకు చేరుకున్నాయి. ఈ పరిణామాల క్రమంలో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్షిప్ (పీపీపీ) విధానం మినహా మరో మార్గం లేకుండా పోయింది.

దీంతో ఎల్అండ్ నుంచి టేకోవర్ చేసుకుంటున్న మొదటి దశ మూడు కారిడార్లతో పాటు రెండో దశ నిర్మాణం బాధ్యతలను కూడా మరో ప్రైవేట్ సంస్థకు అప్పగించే యోచనతో ప్రభుత్వం సంసిద్ధమవుతోంది. అల్అండ్ సంస్థ నుంచి అప్పట్లో ప్రభుత్వం కేటాయించిన భూములు, ఆస్తులు తిరిగి స్వాధీనం చేసుకునే ప్రక్రియను ఈ ఏడాది జూన్ నాటికి పూర్తి చేసి కొత్త సంసకు బాధ్యతలు అప్పగించేందుకు ప్రయత్నాలు ప్రభుత్వంలో జోరుగా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. మొదటి దశ ఆస్తుల అంచనా విలువ రూ.30వేల కోట్లకు పైబడి ఉంటుందని ప్రభుత్వం చెబుతోంది. కానీ అప్పులున్న కారణంగా వడ్డీల భారం మోయలేక ఎల్అండ్ సంస్థ రూ.14వేల కోట్లకే ప్రభుత్వానికి ఇచ్చేసింది. ఇక రెండో దశ ప్రాజెక్టు పీపీపీ మోడ్లో అప్పగిస్తే.. దాదాపు రూ.43వేల కోట్ల అంచనా వ్యయంలో మెట్రో రెండో దశ 10 శాతం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వ వాటాగా పెట్టుబడి భరించాల్సి ఉంటుంది.

# ప్రపంచ సికిల్ సెల్ డే, - ఫ్రైడే డ్రై డే కార్యక్రమాల నిర్వహణ

**మణుగూరులో ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో సదస్సులు**

**మణుగూరు, మహా :** ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం సందర్భంగా మణుగూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి వంశపారంపర్యంగా సంక్రమించే రక్త సంబంధిత వ్యాధి అని, ముందస్తు పరీక్షలు, సరైన వైద్య సలహాలతో వ్యాధి ప్రభావాన్ని తగ్గించవచ్చని ప్రజలకు వివరించారు. వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, ముందస్తు



నిర్ధారణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అదేవిధంగా మణుగూరు మండలంలోని శివలింగాపురం గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించి వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల నివారణపై గ్రామస్తులకు సూచనలు చేశారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, కూలర్లు, నీటి డబ్బాలు వంటి వాటిలో నీరు నిల్వ కాకుండా చూడాలని సూచించారు. వర్షాకాలంలో పరిశుభ్రత పాటించడం ద్వారా అంటువ్యాధులను నివారించవచ్చని ఆరోగ్య సిబ్బంది తెలిపారు. ప్రజలు ఆరోగ్య పరిరక్షణ విషయంలో అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో డాక్టర్ పావని, వీరస్వామి, డి పరంగిణి, రాంప్రసాద్, కృష్ణ, రాధతో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్లు అర్జున్ కు షాక్

**హైదరాబాద్, మహా :** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి ఆయనపై కేసు నమోదైన విషయం తెలిసిందే. సోమవారం విచారణకు హాజరు కావాలని సమన్లలో పేర్కొంది. ఈ కేసులో అల్లు అర్జున్‌ను ఏ11గా పోలీసులు చేర్చారు. ఏ1 నుంచి ఏ10 వరకూ నిందితులుగా సంధ్య థియేటర్ యాజమాన్యం ఉంది. ఈ ఘటనలో ఇప్పటివరకూ 19 మందికి సమన్లు జారీ అయ్యాయి. వీరి వ్యక్తిగత హాజరు తర్వాత విచారణ ప్రారంభం కానుంది. ఇప్పటికే 23 మందిని నిందితులుగా చేర్చి పోలీసులు ఛార్జ్ షీట్ దాఖలు చేశారు.

**అసలేం జరిగిందంటే?**

2024, డిసెంబర్ 4న పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా... ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. థియేటర్‌కు వచ్చిన అల్లు అర్జున్‌ను చూసేందుకు ఒక్కసారిగా అభిమానులు దూసుకు రావడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. దీంతో ఈ ఘటనకు థియేటర్ యాజమాన్యంతో పాటు అల్లు అర్జున్‌ను కూడా బాధ్యున్ని చేస్తూ పోలీసులు కేసు నమోదు చేశారు. బాలుడు శ్రీతేజ్ కుటుంబానికి అల్లు అరవింద్‌తో పాటు మూవీ టీం అండగా నిలిచింది. ఫ్యామిలీకి ఆర్థిక సాయం అందించడం సహా శ్రీతేజ్ వైద్యానికి సాయం అందించారు. శ్రీతేజ్ పూర్తిగా కోలుకున్నాడు.

# ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

**యువకుడికి తీవ్ర గాయాలు, ఎంజీఎం కు తరలింపు**

**మహా వరంగల్ బ్యూరో;** వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామ సమీపంలోని ప్రధాన రహదారిపై కొద్దిసేపటి క్రితం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి, గాయపడిన యువకుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అయితే, ప్రమాదం జరిగిన కొంత సమయం గడిచినా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



## చార్మినార్‌లో కల్తీ ఫాస్ట్ ఫుడ్ గోదాముపై హెచ్ ఫాస్ట్ ఆకస్మిక దాడి!

**హైదరాబాద్, మహా.:** హైదరాబాద్ పాతబస్తీలోని చార్మినార్ పరిధిలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఒక అక్రమ ఫాస్ట్ ఫుడ్ గోదాము బండారం బయటపడింది. నగరంలో ఆహార కల్తీ, అసురక్షిత పద్ధతులపై ఉక్కుపాదం మోపుతున్న హెచ్‌ఫాస్ట్ (హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ టీమ్) బృందం.. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ తో కలిసి హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక దాడులు నిర్వహించింది. విశ్వసనీయ సమాచారం మేరకు చార్మినార్‌లోని పంచ్ మొహల్లా, న్యూ లాడ్ బజార్‌లో ఉన్న 'మెసర్స్ అల్ అక్బర్ ఫాస్ట్ ఫుడ్ అండ్ గోడౌన్' ప్రాంగణాన్ని అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి. ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు కలిగించేలా అత్యంత అపరిశుభ్రమైన, ప్రమాదకరమైన పరిస్థితుల్లో అక్కడ ఆహార పదార్థాలను తయారు చేసి నిల్వ చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. కనీస అనుమతులు లేకుండా, ఎలాంటి ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ తీసుకోకుండానే గుట్టుచప్పుడు కాకుండా ఈ దందాను నడిపిస్తున్నారు. ఆహారం ఆకర్షణీయంగా కనిపించేందుకు నిషేధిత, కృత్రిమ రంగులైన ఎంఎస్కే లయన్ గ్రీన్, రాస్ప్‌బెర్రీ రెడ్ వంటి రసాయనాలను విచ్చలవిడిగా వాడుతున్నట్లు తేలింది. వీటికి తోడు పాడైపోయిన, అత్యంత ప్రమాదకరమైన వంట నూనెనే పదే పదే ఉపయోగిస్తున్నారని నిర్ధారించారు. కనీస నాణ్యత లేని నీటిని వాడటంతో పాటు, ఆ గోదాము పరిసరాల్లో కీటకాల నియంత్రణ లేకపోవడం వల్ల తీవ్ర అపరిశుభ్ర వాతావరణం నెలకొందని అధికారులు గుర్తించారు.
దాడుల అనంతరం ఈ గోదాము నుంచి సుమారు 110 కిలోల ఫ్రైడ్ చికెన్, ఒక్కొక్కటి 15 లీటర్ల సామర్థ్యం గల 6 వంట నూనె టిన్నులు, ప్రాణాంతకమైన కృత్రిమ రసాయన ఆహార రంగులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ వ్యాపారాన్ని నిర్వహిస్తున్న ఇద్దరు బాధ్యులను అదుపులోకి తీసుకున్నారు

### అన్నవరం సత్యదేవుని ఆదాయం కోట్లలో

# భక్తులపై భారం ఏల?

- రూ.157 కోట్లకు పైగా ఆదాయం అంచనా.
- అయినా పెరుగుతున్న రుసుములు, పారదర్శకతపై ప్రశ్నలు
- శాశ్వత ఈవో లేకపోవడం, రాజకీయ మర్యాదల ఖర్చులు, పరిపాలనపై విమర్శలు





ప్రస్తుతం ఇన్చార్జ్ ఈవోగా ఉన్న నల్లం చక్రధర్ రావు

**అన్నవరం, మహా** : రాష్ట్రంలోని అత్యంత ప్రసిద్ధ పుణ్య క్షేత్రాల్లో ఒకటైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం మరోసారి చర్చనీయాంశంగా మారింది. కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ దేవస్థానం ప్రస్తుతం ఆదాయం, వ్యయాలు, పరిపాలనా వ్యవహారాలు, భక్తులపై పెరుగుతున్న ఆర్థిక భారం వంటి అంశాల కారణంగా విమర్శలు ఎదుర్కొంటోంది. దేవస్థానం ప్రకటించిన 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ అంచనాల ప్రకారం మొత్తం ఆదాయం రూ.157 కోట్లకు పైగా వచ్చింది. హుండీ కానుకలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు, ప్రసాదాల విక్రయాలు, దర్శన టికెట్లు, వసతి సదుపాయాల ద్వారా భారీగా ఆదాయం సమకూరుతోంది. అయితే ఇంతటి ఆదాయం లభిస్తున్నప్పటికీ భక్తులపై రుసుముల భారం ఎందుకు పెరుగుతోందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**వ్రతాలు, దర్శనాలు, వసతి... అన్నింటికీ పెరిగిన ధరలు**

ఇటీవలి కాలంలో వ్రతాల రుసుములు, ప్రత్యేక దర్శన టికెట్ల ధరలు, వసతి గదుల అద్దెలు పెరిగిన విషయం తెలిసిందే. సాధారణ భక్తులు ఆలయ దర్శనానికి వచ్చే సమయంలో గతంతో పోలిస్తే అధిక వ్యయం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు కోట్ల రూపాయల ఆదాయం వస్తుండగా, మరోవైపు భక్తులపై అదనపు భారం మోపాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. దేవస్థానం ఆదాయాన్ని భక్తుల సౌకర్యాల విస్తరణకు వినియోగిస్తున్నారా? లేక పరిపాలనా వ్యయాలే అధికమవుతున్నాయా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**పెరుగుతున్న పరిపాలనా ఖర్చులు**

దేవస్థానంలో ఉద్యోగుల జీతభత్యాలు, పరిపాలనా ఖర్చులు, ఇతర నిర్వహణ వ్యయాలు గణనీయంగా పెరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆదాయం పెరుగుతున్న కొద్దీ భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అందుకు బదులుగా రుసుములు పెరగడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఆలయ అభివృద్ధి పనులకు, యాత్రికుల సౌకర్యాల పెంపుకు ఎంత నిధులు కేటాయిస్తున్నారు? పరిపాలనా ఖర్చులకు ఎంత వెచ్చిస్తున్నారు? అనే అంశాలపై పూర్తి వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని భక్తులు కోరుతున్నారు.

**రాజకీయ పర్యటనలకు. దేవస్థానం నిధుల వినియోగమా?**

ఇటీవలి కాలంలో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల ఆలయ పర్యటనల సందర్భంగా దేవస్థానం తరఫున ప్రత్యేక మర్యాదలు, కండువాలు, స్వామివారి చిత్రపటాలు, ప్రసాదాలు అందిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఒక నాయకుడి వెంట వందలాది మంది అనుచరులు వచ్చిన సందర్భాల్లో వారికి కూడా దేవస్థానం తరఫున ఏర్పాట్లు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ ఖర్చులకు సంబంధించిన లెక్కలు ఏమిటి? ఎవరి అనుమతితో ఈ వ్యయాలు జరుగుతున్నాయి? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు రావాల్సి ఉందని భక్తులు అభిప్రాయపడుతున్నారు.

**శాశ్వత ఈవో నియామకంపై సందిగ్ధత**

అన్నవరం దేవస్థానంలో పూర్తి స్థాయి శాశ్వత ఈవో లేకపోవడం కూడా చర్చనీయాంశంగా మారింది. కీలకమైన ఈ దేవస్థానానికి ఎందుకు ఇప్పటికీ శాశ్వత కార్యనిర్వాహక అధికారి నియామకం జరగలేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన పలువురు అధికారులు వివాదాల్లో చిక్కుకోవడం, తరచూ బదిలీలు జరగడం వంటి పరిణామాలు కూడా అనుమానాలకు తావిస్తున్నాయని పలువురు పేర్కొంటున్నారు.

**డిజిటల్ వ్యవస్థపై ప్రశంసలు... అమలుపై సందేహాలు**

దేవస్థానంలో డిజిటల్ చెల్లింపుల విధానాన్ని ప్రవేశ పెట్టడం ఆధునికతకు నిదర్శనంగా భావిస్తున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వృద్ధులు, నిరక్షరాస్యులు, సాధారణ భక్తులకు ఇబ్బందులు లేకుండా తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఉన్నాయా? అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. డిజిటల్ లావాదేవీల నిర్వహణలో పారదర్శకత, పర్యవేక్షణ, భద్రతా ప్రమాణాలపై కూడా స్పష్టత అవసరమని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**శ్వేతపత్రం విడుదల చేయాలంటున్న భక్తులు**

అన్నవరం దేవస్థానం ఏ రాజకీయ పార్టీకి చెందినది కాదు. ఇది కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీక. భక్తులు సమర్పించే ప్రతి రూపాయి పవిత్రమైనదని, ఆ నిధుల వినియోగంపై పూర్తి పారదర్శకత ఉండాలని భక్తులు కోరుతున్నారు. దేవస్థానం ఆదాయంవ్యయాలపై సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలని, వివాదాస్పద ఖర్చులపై స్వతంత్ర విచారణ జరపాలని, శాశ్వత ఈవోను నియమించాలని, అవసరం లేని ఖర్చులను నియంత్రించాలని హిందూ సంఘాలు, భక్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. "ఆలయాలను నిలబెట్టేది అధికారులు కాదు... రాజకీయ నాయకులు కాదు... భక్తులే. అందుకే భక్తుల విశ్వాసాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత" అని పలువురు భక్తులు అభిప్రాయపడుతున్నారు.

## విద్యాశాఖను వికాసం వైపు నడిపిస్తున్నాం

**సీఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, మహా :** విద్యార్థులు ఆత్మగౌరవంతో పాఠశాలకు వెళ్లేందుకు ఎడ్యుకేషన్ కిట్లను పంపిణీ చేస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. నగరంలోని ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీని గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి సీఎం ప్రారంభించారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు 22 వస్తువులతో కిట్లు అందించారు. వసతి గృహ విద్యార్థులకు 10, పాఠశాల విద్యార్థులకు 7 వస్తువులతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "తెలంగాణ భాషా ప్రయుక్తరాష్ట్రంగానో, పాలనా సౌలభ్యం కోసమో ఏర్పడింది కాదు. 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, విద్యార్థుల ఆత్మ బలిదానాలతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైంది. తెలంగాణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, ఉపాధి కోసం ఎంతోమంది త్యాగాలు చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉంది.. వాటిని పునరుద్ధరించాలి. విద్యాశాఖను గతంలో విధ్వంసం చేశారు. గత పాలకుల అరాచకంతో రాష్ట్రానికి వందేళ్ల నష్టం జరిగింది. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపొందించి ప్రక్షాళన చేపట్టాం. విధ్వంసమైన విద్యాశాఖను వికాసం వైపు నడిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం బడ్జెట్‌లో 8.5 శాతం నిధులు కేటాయించాం. వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం రూ.26,600 కోట్లు ఖర్చు చేస్తున్నాం. వీటిని భావితరాల భవిష్యత్తును నిర్ణయించే పెట్టుబడులుగా భావిస్తున్నాం. ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు పెట్టారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇలా బోర్డు పెట్టే పరిస్థితి వస్తుందని ఎవరూ ఊహించి ఉండరు. ఉద్యోగులకు జీతాల మాదిరిగానే ప్రతినెలా ఒకటో తేదీన విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తాం'' అని రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, కేశవరావు, షబ్బీర్ అలీ, వీహెచ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ కాబోయే ప్రధాని

- డాక్టర్ సెల్ రక్తదానశిబిరంలో టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

**హైదరాబాద్, మహా :** ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని గాంధీ భవన్‌లో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం టీపీసీసీ డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ విభాగం స్టేట్ చైర్మన్ డాక్టర్ రాజీవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, వైద్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకాగా, ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాతలను అభినందించారు. రాహుల్ గాంధీ ఈ దేశానికి కాబోయే ప్రధాని అని, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలే రాహుల్ గాంధీ ఆశయాలకు నిజమైన సాక్ష్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజా సేవకు ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు జీవనాధారం అందించవచ్చని డాక్టర్ రాజీవ్ పేర్కొన్నారు.మంత్రి సీతక్క ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అజారుద్దీన్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, కార్పొరేషన్ చైర్మన్లు, వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 250 మందికి పైగా రక్తదానం చేయగా, రక్తదానం మహాదానం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని డాక్టర్ రాజీవ్ పేర్కొన్నారు.

### బలమైన రాష్ట్రాలతోనే

# నవభారత నిర్మాణం

- స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్' మంత్రంతో ఏపీ అడుగులు.
- మాకు ఇగోలు లేవు.. రాష్ట్ర ప్రగతే మా లక్ష్యం.
- పారిశ్రామికవేత్తలకు కేవలం వాట్సాప్ దూరంలోనే ఉంటా.
- కోల్‌కతా ఐసీసీ ప్లీనరీ సదస్సులో పెట్టుబడిదారులకు మంత్రి నారా లోకేశ్ ఆహ్వానం



**కోల్‌కతా,మహా** : రాష్ట్రాలు ఆర్థికంగా, పారిశ్రామికంగా బలంగా ఉన్నప్పుడే సర్వతోముఖాభివృద్ధి సాధించిన బలమైన భారతదేశ నిర్మాణం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఉద్ఘాటించారు. రాష్ట్రాల మధ్య నెలకొనే ఆరోగ్యకరమైన పోటీ దేశాభివృద్ధికి నిజమైన చోదకశక్తిగా పనిచేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. కోల్‌కతాలోని ఐటీసీ సోనార్ హోటల్ వేదికగా ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) ఆధ్వర్యంలో 'ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలు' అనే అంశంపై జరిగిన ప్లీనరీ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి ఆయన చేసిన ప్రసంగం సభికులను విశేషంగా ఆకట్టుకుంది. పారిశ్రామిక రంగంలో నూతన విప్లవానికి తెరలేపిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో దేశ, విదేశీ పెట్టుబడిదారులు భాగస్వాములు కావాలని ఆయన మనస్ఫూర్తిగా ఆహ్వానించారు.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం సుస్థిర ప్రగతితో ముందుకెళ్తోందని, కేంద్రం పారిశ్రామిక రంగంలో తీసుకొస్తున్న నూతన సంస్కరణలను ఆచరణలో పెట్టడంలో ఆంధ్రప్రదేశ్ సత్తా చాటుతోందని మంత్రి వివరించారు. ముఖ్యంగా దేశంలోకి వస్తున్న మొత్తం పెట్టుబడుల్లో ఏకంగా 25 శాతం ఏపీకే దక్కుతుండటం తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని ఆయన గర్వంగా చెప్పారు. తమ రాష్ట్రం ప్రధానంగా 'స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్' అనే మూడు మూలస్తంభాల ఆధారంగా ముందుకు సాగుతోందని లోకేశ్ స్పష్టం చేశారు. కేవలం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వరకే పరిమితం కాకుండా 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'ను తమ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గూగుల్ లాంటి గ్లోబల్ సంస్థ పెట్టుబడిని 13 నెలల్లోనే సాధించడం, ఒకే ఒక్క జూమ్ కాల్ ద్వారా ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టును ఖరారు చేయడం, పుట్టపర్తిలో 37 రోజుల రికార్డు వ్యవధిలోనే 600 ఎకరాలు సేకరించి పరిశ్రమకు శంకుస్థాపన చేయడం తమ వేగానికి ఉదాహరణలని వివరించారు. పారిశ్రామిక విధానాల్లో స్థిరత్వాన్ని కొనసాగిస్తూనే, ప్రభుత్వాన్ని కేవలం ఒక నియంత్రణ సంస్థగా కాకుండా సేవలు అందించే భాగస్వామిగా మలుచుకున్నామని తెలిపారు. మార్వాడీల వ్యాపార సూత్రమైన 'కస్టమర్ ఈజ్ గాడ్' స్ఫూర్తితోనే పారిశ్రామికవేత్తలను దేవుళ్లుగా భావించి సేవలు అందిస్తామని భరోసా ఇచ్చారు.
ఇదే సదస్సులో పశ్చిమ బెంగాల్‌తో ఉన్న అనుబంధాన్ని, ఆ రాష్ట్ర ప్రాముఖ్యతను లోకేశ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. బెంగాల్ ఈరోజు ఏది ఆలోచిస్తుందో, రేపు యావత్ భారతదేశం అదే ఆలోచిస్తుందనే నానుడిని తాను చిన్నప్పటి నుంచి వింటూ పెరిగానని గుర్తుచేసుకున్నారు. భారత దేశ మేధో, సాంస్కృతిక, ఆర్థిక ప్రస్థానానికి కోల్‌కతాయే అసలైన రాజధాని అని కితాబిచ్చారు. అంతకుముందు రోజు బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని స్వయంగా కలిసిన విషయాన్ని పంచుకుంటూ, అమరావతి రాజధాని నిర్మాణం కోసం భావోద్వేగాలతో ముడిపడి ఉన్న భూములను రైతుల నుంచి ల్యాండ్ పూలింగ్ ద్వారా ఏ విధంగా సేకరించగలిగామో ఆమెకు వివరించినట్లు తెలిపారు. అభివృద్ధి పట్ల మమతా బెనర్జీకున్న అంకితభావం తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని ఆయన ప్రశంసించారు.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అపార అనుభవం, దార్శనికతతో 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల బృహత్తర ఆర్థిక వ్యవస్థగా నిలపడమే తమ లక్ష్యమని లోకేశ్ ఉద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా రానున్న జులై నెలలో ప్రతిష్ఠాత్మక భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించడంతో పాటు, మంగళగిరిలో అంతర్జాతీయ స్థాయి జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్‌ను నిర్మించనున్నట్లు ప్రకటించారు. ఏపీలో ప్రస్తుతం ఉన్నది యువశక్తి, నైపుణ్యంతో నిండిన కేబినెట్ అని, తమకు ఎలాంటి ఇగోలు, అహాలు లేవని, కేవలం రాష్ట్ర అభివృద్ధి సాధించాలనే కసితో మాత్రమే పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలకు తాను కేవలం ఒక వాట్సాప్ మెసేజ్ దూరంలోనే అందుబాటులో ఉంటానని, వారు రాష్ట్రంలో పెట్టే ప్రాజెక్టును తమ సొంత ప్రాజెక్టుగా భావించి వేగంగా అనుమతులు ఇప్పించే బాధ్యత తనదేనని లోకేశ్ అభయమిచ్చారు. ఈ ప్రతిష్ఠాత్మక సమావేశంలో ఐసీసీ ప్రెసిడెంట్ బ్రిజ్ భూషణ్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు కేశవ్ భజంక సహా పలువురు జాతీయ స్థాయి కార్పొరేట్ ప్రముఖులు పాల్గొన్నారు.

## హోంమంత్రి అనితపై అనుచిత వ్యాఖ్యలు.

- గుడివాడ అమర్‌నాథ్‌కు మహిళా కమిషన్ నోటీసులు!
- ఈ నెల 24న విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశం.
- సుమోటోగా కేసు నమోదు చేసి సీరియస్ యాక్షన్.
- తన వ్యాఖ్యలను టీడీపీ వక్రీకరించిందన్న మాజీ మంత్రి అమర్‌నాథ్.



**అమరావతి, మహా:** రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యవహారంలో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ షాక్ ఇచ్చింది. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా ఆయన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన కమిషన్.. ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేసినట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు విచారణకు హాజరుకావాలంటూ ఆయనకు నోటీసులు జారీ చేసింది.

**జూన్ 24న విచారణకు ఆదేశం**

హోంమంత్రిపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి తగిన ఆధారాలతో సహా వివరణ ఇచ్చేందుకు జూన్ 24వ తేదీ ఉదయం 11 గంటలకు కమిషన్ ఎదుట వ్యక్తిగతంగా హాజరు కావాలని గుడివాడ అమర్‌నాథ్‌ను నోటీసుల్లో ఆదేశించారు. ఒకవేళ నిర్దేశిత గడువులోగా స్పందించని పక్షంలో.. కమిషన్ వద్ద ఇప్పటికే అందుబాటులో ఉన్న ఫిర్యాదులు, వీడియో క్లిప్‌లు, ఇతర ఆధారాలను బట్టి చట్టపరమైన తదుపరి చర్యలు తీసుకుంటామని మహిళా కమిషన్ అందులో తీవ్రంగా హెచ్చరించింది.

**దుమారం రేపిన 'మేకప్' వ్యాఖ్యలు**

ఇటీవల రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితను ఉద్దేశిస్తూ అమర్‌నాథ్ పరుష పదజాలంతో విమర్శలు చేశారు. ఆమెను "మేకప్ మినిస్టర్" అని అభివర్ణించడమే కాకుండా, ఆమె వేసుకునే మేకప్‌తో గోడలకు పుట్టీ కూడా పెట్టుకోవచ్చంటూ తీవ్ర వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఒక మహిళా మంత్రిపై మాజీ మంత్రి హోదాలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యక్తిగత, కించపరిచే వ్యాఖ్యలు చేయడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ వ్యాఖ్యలు మహిళల గౌరవానికి భంగం కలిగించేవిగా పరిగణిస్తూ మహిళా కమిషన్ తాజా చర్యలు చేపట్టింది.

**వెనక్కి తగ్గేది లేదన్న అమర్‌నాథ్**

తన వ్యాఖ్యలపై వివాదం చెలరేగడంపై గుడివాడ అమర్‌నాథ్ స్పందించారు. అధికార టీడీపీ రాజకీయ ప్రయోజనాల కోసమే తన మాటలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరిస్తోందని ఆయన ఆరోపించారు. తాను మహిళలను గానీ, ఏ ఒక్క వర్గాన్ని గానీ కించపరిచే ఉద్దేశంతో మాట్లాడలేదని, కేవలం ఒక వ్యక్తి చేసిన వ్యాఖ్యలకు మాత్రమే తాను కౌంటర్ ఇచ్చానని సమర్థించుకున్నారు. తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేసిన ఆయన.. భవిష్యత్తులోనూ మంత్రి అనిత తీరు మారకపోతే తన స్పందన ఇలాగే ఉంటుందని తేల్చిచెప్పారు.

## యువశక్తితోనే వికసిత భారత్: కిషన్ రెడ్డి

- పీఎం-వీబీఆర్‌వైతో 3.5 కోట్ల ఉద్యోగాల లక్ష్యం
- యువతకు రూ.15 వేల ప్రోత్సాహకం
- 2026 నాటికి ప్రపంచ శ్రామిక శక్తిలో 66% భారతీయులు
- జాబ్ సీకర్స్ నుంచి జాబ్ క్రియేటర్స్‌గా యువత ఎదుగుదల
- తెలంగాణలో 25 వేలకుపైగా సంస్థల నమోదు

**హైదరాబాద్, మహా:** భారత అభివృద్ధికి యువశక్తి, శ్రామికశక్తే ప్రధాన బలమని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం యువతకు పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన 'ప్రధాన మంత్రి వికసిత భారత్ రోజ్‌గార్ యోజన' సదస్సులో మాట్లాడిన ఆయన, రూ.99,446 కోట్ల వ్యయంతో అమలవుతున్న ఈ పథకం ద్వారా రాబోయే రెండేళ్లలో దేశవ్యాప్తంగా 3.5 కోట్ల కొత్త ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. తొలిసారి ఫార్మల్ రంగంలో ఉద్యోగాల్లో చేరే యువతకు రూ.15 వేల వరకు ఆర్థిక ప్రోత్సాహకం అందిస్తామని చెప్పారు. ఏప్రిల్ 2020 నుంచి 2025 వరకు 3.45 కోట్ల మంది యువత ఫార్మల్ వర్క్‌ఫోర్స్‌లో చేరారని, ప్రతి ఏడాది సగటున 80 లక్షల మంది యువత శ్రామిక శక్తిగా మారుతున్నారని వెల్లడించారు. 2026 నాటికి ప్రపంచవ్యాప్తంగా కొత్తగా ఉద్యోగ రంగంలోకి వచ్చే వారిలో 66 శాతం మంది భారతీయులే ఉంటారని అంచనా వేశారు. స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాల ఫలితంగా భారత యువత ఉద్యోగాలు కోరేవారి స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదుగుతోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో 2.2 లక్షల స్టార్టప్‌లు, 120కిపైగా యూనికార్న్‌లు ఉన్నాయని, భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌గా నిలిచిందని తెలిపారు.



## ప్రాణాలకు రక్షణ.. పాదచారులకే పెద్దపీట!

- ఫుట్‌పాత్‌పై నడవడం ప్రాథమిక హక్కు.
- సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు.
- నిర్వహణ బాధ్యత స్థానిక సంస్థలదేనని స్పష్టీకరణ.

**ఢిల్లీ, మహా** : దేశ రహదారులపై పాదచారుల భద్రతకు సంబంధించి సుప్రీంకోర్టు అత్యంత కీలకమైన, చారిత్రక తీర్పును వెలువరించింది. సక్రమంగా నిర్మించి, ఎలాంటి ఆక్రమణలకు తావులేకుండా నిర్వహించే ఫుట్ పాత్‌లపై నడవడం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. వాహనాల రాకపోకల కంటే పాదచారుల హక్కులకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని తేల్చిచెబుతూ.. ఫుట్ పాత్‌ల నిర్మాణం, నిర్వహణ పూర్తిగా స్థానిక సంస్థల బాధ్యతేనని తేల్చిచెప్పింది.జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ ఏ.ఎస్. చందూర్‌కర్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ మేరకు తీర్పును వెల్లడించింది. భారత రాజ్యాంగం ప్రసాదించిన ఆర్టికల్ 19(1)(డి) ప్రకారం దేశవ్యాప్తంగా స్వేచ్ఛగా సంచరించే హక్కు, ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కులో భాగంగానే ఫుట్ పాత్‌పై నడిచే హక్కు కూడా అంతర్భాగమని ధర్మాసనం తన తీర్పులో అత్యంత ప్రస్ఫుటంగా పేర్కొంది. ప్రతి పౌరుడు గౌరవప్రదమైన జీవనం సాగించేందుకు సురక్షితమైన ఫుట్ పాత్‌లు అత్యవసరమని, ఆ సదుపాయాలను కల్పించాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వ అధికారులపైనే ఉందని జస్టిస్ నరసింహ ఈ సందర్భంగా వివరించారు.కర్ణాటకలో చోటుచేసుకున్న ఓ విషాదకర ఘటన ఈ చారిత్రక తీర్పునకు దారితీసింది. పాఠశాలకు వెళుతున్న ఓ చిన్నారి బాలుడిని లారీ ఢీకొట్టడంతో అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఆ రహదారి వెంబడి సరైన ఫుట్ పాత్ లేకపోవడమే ఈ ఘోర ప్రమాదానికి ప్రధాన కారణమని కోర్టు విచారణలో తేలింది. ఈ నేపథ్యంలో బాధితుడి కుటుంబానికి చెల్లించాల్సిన పరిహారాన్ని సుప్రీంకోర్టు రూ.11.44 లక్షలకు పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది.ప్రస్తుతం దేశవ్యాప్తంగా నగరాల్లో ఫుట్ పాత్‌లు సక్రమంగా లేకపోవడం, ఇష్టారాజ్యంగా ఆక్రమణలకు గురికావడం, అసలు అందుబాటులోనే లేకపోవడం వంటి ప్రధాన సమస్యలను ధర్మాసనం ప్రస్తావించింది. ఇది కేవలం మౌలిక సదుపాయాల లేమి మాత్రమే కాదని, ఒక నాగరికతా సమస్య అని న్యాయస్థానం అభివర్ణించింది. రహదారులు నిర్మించిన ప్రతిచోటా విధిగా ఫుట్ పాత్‌లను సైతం నిర్మించి, వాటిని నిరంతరం సంరక్షించాల్సిన గురుతర బాధ్యత మున్సిపల్ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు, గ్రామ పంచాయతీలదేనని సుప్రీంకోర్టు గుర్తు చేసింది. పాదచారుల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఒక సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని సూచించింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ తాజా తీర్పు భవిష్యత్తులో దేశవ్యాప్తంగా పట్టణ ప్రణాళిక, రహదారుల నిర్మాణ విధానాలపై అత్యంత సానుకూల ప్రభావం చూపుతుందని న్యాయనిపుణులు విశ్లేషిస్తున్నారు.

# 1971 నాటి భయం మళ్లీ మొదలు?



పహేల్గాం దాడుల తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో గట్టి ఎదురుదెబ్బలు తిన్న పాకిస్తాన్.. ఇప్పుడు రూటు మార్చి భారత్ పై ఏదో విధంగా పైచేయి సాధించేందుకు మిత్రదేశం చైనా సాయం తీసుకుంటోంది. అలాగే భూతల, గగనతల యుద్ధాల కంటే జల యుద్ధానికి సిద్ధమవుతోంది. ఇందులోనూ భారత్ ను ఎదుర్కోవడం సాధ్యం కాదని తెలిసినా చైనా సాయంతో ఈ దుస్సాహసానికి సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా తమకు ఎలాంటి సంబంధం లేని బంగాళాఖాతంలో చైనా నుంచి తెచ్చుకున్న జలాంతర్గాముల్ని మోహరిస్తోంది. అదీ 1971 తర్వాత తొలిసారి ఇలా చేస్తోంది. చైనా నుంచి పాకిస్థాన్ సైన్యం కొనుగోలు చేసిన అత్యాధునిక 'హంగోర్' శ్రేణి జలాంతర్గామి కరాచీ తీరానికి చేరుకుంది. దీంతో హిందూ మహాసముద్ర ప్రాంతంలో సరికొత్త దేశీయ, రక్షణ సమీకరణాలు మొదలయ్యాయి. ఈ సరికొత్త సబ్‌మెరైన్ సహాయంతో బంగాళాఖాతంలో తిరిగి తమ నౌకాదళ ఉనికిని బలంగా చాటుకోవాలని పాకిస్థాన్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. గతంలో జరిగిన 1971 భారత్‌పాక్ యుద్ధంలో ఎదురైన ఘోర పరాజయం తర్వాత బంగాళాఖాతంలో పాకిస్థాన్ నావికాదళ ప్రవేశం పూర్తిగా నిలిచిపోయింది. కానీ చైనా సైనిక అండదండలతో ఇప్పుడు మళ్లీ అదే వివాదాస్పద అంతర్జాతీయ జలాల్లో తమ పూర్వ పట్టును ఏ విధంగానైనా సాధించేందుకు పాక్ ప్రస్తుతం తీవ్రంగా శ్రమిస్తోంది.

నదీ జలాల ఒప్పందంలోని కొన్ని నిబంధనలను భారతదేశం తాత్కాలికంగా నిలిపివేసిన నేపథ్యంలో.. పాకిస్తాన్ వైపు ప్రవహించే నదులపై జలవిద్యుత్ ప్రాజెక్టుల (హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్ట్స్) నిర్మాణాన్ని భారత్ మరింత వేగవంతం చేసింది. దీంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురైన పాకిస్తాన్.. భారత్ నీటిని ఒక ఆయుధంగా వాడుకుంటోందంటూ అంతర్జాతీయ వేదికలపై నిరంతరం తప్పుడు ఆరోపణలు చేస్తోంది. అయితే, పాకిస్తాన్ చేస్తున్న ఈ అబద్ధపు ప్రచారాన్ని సింధు నదీ జలాల వ్యవహారాల మాజీ భారత కమిషనర్ పి.కె. సక్సేనా పక్కా ఆధారాలతో తిప్పికొట్టారు. భారత్‌కు జరిగిన అన్యాయాన్ని ఎండగట్టిన మాజీ కమిషనర్.. ఈ అంతర్జాతీయ ఒప్పందం దాని అసలు రూపంలో భారతదేశానికి పూర్తిగా అన్యాయం చేసేలా ఉందని, భారత్‌పై ఏకపక్షంగా ఆంక్షలు విధించేలా రూపొందించబడిందని ఆయన గత మే 9న రాసిన ఒక వ్యాసంలో పేర్కొన్నారు. సింధు నదీ వ్యవస్థలోని దాదాపు 80 శాతం జలాలను పాకిస్తానే నియంత్రిస్తోందని, భారత దేశానికి కేవలం 20 శాతం వాటా మాత్రమే దక్కిందనే నిజాన్ని ఆయన ఈ సందర్భంగా బట్టబయలు చేశారు. కొత్తగా చేరిన 'పిఎన్ఎస్ హంగోర్' జలాంతర్గామితో బంగాళాఖాతంలో తమ రక్షణ పరిధి పెరుగుతుందని పాక్ నౌకాదళ ఉన్నతాధికారి కమోడోర్ ఉమర్ ఫరూక్ ఇటీవల శ్రీలంక పర్యటనలో కీలక వ్యాఖ్యలు చేశారు. చైనా నౌకా నిర్మాణ కేంద్రంలో రూపుదిద్దుకుంటున్న ఎనిమిది హంగోర్ క్లాస్ సబ్‌మెరైన్లలో ఇది మొదటిది కావడం రక్షణ రంగంలో ఆసక్తి కలిగిస్తోంది. గాలి లేకుండానే ఎక్కువ రోజులు నీటి అడుగున నిశ్శబ్దంగా ఉంటూ, శత్రువుల సోనార్ కంటపడకుండా సుదీర్ఘ కాలం ప్రయాణించేందుకు ఉపయోగపడే అత్యాధునిక ఎయిర్ ఇండిపెండెంట్ ప్రొపల్షన్ (ఏఐపీ) సాంకేతికత ఈ జలాంతర్గాములకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది.

భౌగోళికంగా బంగాళాఖాతంపై భారతదేశానికి ఎంతో కాలంగా వ్యూహాత్మక ఆధిక్యత ఉంది. విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళ కమాండ్ మరియు వ్యూహాత్మక అండమాన్ నికోబార్ దీవులు మనకు సహజ రక్షణ కవచాలుగా ఉన్నాయి. అయితే బంగ్లాదేశ్‌లో ఇటీవల ప్రభుత్వ మార్పుల తర్వాత పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాల మధ్య నౌకాదళ పరస్పర సహకారం వేగంగా బలపడుతోంది. 1971 నాటి చారిత్రక విముక్తి యుద్ధం తర్వాత తొలిసారిగా గత నవంబర్‌లో ఒక పాక్ యుద్ధనౌక బంగ్లాదేశ్‌కు చెందిన చటోగ్రామ్ రేవుకు స్నేహపూర్వక పర్యటన నిమిత్తం చేరుకోవడం హిందూ మహాసముద్ర ప్రాంతంలోని దేశాల మధ్య వస్తున్న వ్యూహాత్మక మార్పుల తీవ్రతను సూచిస్తోంది. మరోవైపు 'హంగోర్' అనే పేరు భారత్‌పాక్ యుద్ధ చరిత్రలో ఒక బలమైన సెంటిమెంట్ మరియు వివాదానికి ప్రతీకగా నిలిచింది. 1971 యుద్ధ సమయంలో భారత నావికాదళానికి చెందిన ఐఎన్ఎస్ ఖుక్రీని ముంచిన పాక్ సబ్‌మెరైన్ పేరు కూడా ఇదే కావడం విశేషం. ప్రస్తుతం భారత నావికాదళం అణు విభాగపు జలాంతర్గాములు, పలు విమాన వాహక నౌకలతో స్వయంసమృద్ధి సాధించి అంతర్గతంగా ఎంతో బలంగా ఉంది. బంగాళాఖాతంలో పాక్ నౌకల కదలికలు నేరుగా తక్షణ ముప్పు కాకపోయినా, చైనాతో కలిసి పాక్ రచిస్తున్న ఈ సరికొత్త చొరబాటు వ్యూహాలు భవిష్యత్తులో భారత రక్షణ రంగాన్ని మరింత అప్రమత్తం చేయవలసిన అవసరాన్ని గట్టిగా గుర్తు చేస్తున్నాయి. భారత అధికారిక ప్రతినిధి చేసిన ఈ బలమైన వాదనతో డిఫెన్స్‌లో పడిన పాకిస్తాన్ ప్రస్తుత జల వనరుల కమిషనర్ సయ్యద్ ముహమ్మద్ అలీ షా.. పాకిస్తాన్‌కు చెందిన ప్రముఖ వార్తాపత్రిక 'డాన్'లో రాసిన ఒక వ్యాసంలో దీనిపై ఎదురుదాడికి దిగారు. ఈ ఒప్పందం భారతదేశం యొక్క ఉదారత వల్ల ఏర్పడింది కాదని.. 1948లో ఏర్పడిన కాల్వల నీటి సంక్షోభం (కెనాల్ వాటర్ క్రైసిస్) వల్ల ఉత్పన్నమైన రక్షణ భయాల ఫలితంగానే కుదిరిందని ఆయన వాదించారు. భారతదేశం తన 'రన్ ఆఫ్ రివర్' జలవిద్యుత్ ప్రాజెక్టుల ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవడానికి ఒప్పందంలో అనుమతి ఉన్నప్పటికీ.. కేవలం ఒక ప్రాజెక్టుకు ఆ పేరు పెట్టడమే దానికి చట్టబద్ధతను తీసుకురాదని ఆయన పేర్కొన్నారు. దిగువన ఉన్న పాకిస్తాన్ హక్కులను రక్షించడానికే ఈ ఆంక్షలు విధించబడ్డాయని ఆయన చెప్పుకొచ్చారు. ఏదేమైనప్పటికీ, తన దేశ వ్యవసాయ అవసరాల కోసం పూర్తిగా భారత నదీ జలాలపైనే ఆధారపడే పాకిస్తాన్.. భారత్ చేపట్టే అభివృద్ధి ప్రాజెక్టులకు నిరంతరం అడ్డుకట్ట వేయడమే పనిగా పెట్టుకుందనే విషయం ఈ తాజా చర్చల ద్వారా మరోసారి అంతర్జాతీయంగా రుజువైంది.



**(రాజేష్ జైన్ నిడార్కర్)**
**సీనియర్ జర్నలిస్ట్**

# వికృత క్రీడ.. ర్యాగింగ్



ఎదుటి వారిని ఏడిపించడం, హింసించటం, చులకన చేయటం, అతిగా ఆట పట్టించటం, అవహేళన చేయటం, వేధించటం, మానసిక, భౌతిక దాడులు చేయటం... ఇలాంటి లక్షణాలు వున్న వారిని మానసిక రోగులుగా చెప్పుకుంటాం. అందులో సందేహం లేదు. వికృత చేష్టలతో ఎదుటి వారిని బాధించి రాక్షసానందం పొందటం ఈ ఆధునిక సమాజంలో ఇంకా వెలుగులోకి వస్తున్నాయి. అంటే మన సమాజంలో ఇంకా చాలా మార్పు రావల్సిన అవసరం ఉందని ఇది చెప్పకనే చెబుతోంది. ప్రస్తుతం ఈ మానసిక వ్యాధి విద్యార్థిలోకంలో కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. దీనికి ర్యాగింగ్ అంటూ ఓ పేరు కూడా పెట్టుకున్నారు. విచక్షణ విడిచారు. తమ తోటి విద్యార్థుల పట్ల అమానుష ప్రవర్తనకు దిగారు. ఇక్కడ గమనించవలసిన అంశం అత్యంత కీలకమైంది. అలా ర్యాగింగ్ చేసే వారి జాబితాలో ఎక్కువగా వైద్య విద్యార్థులే ఉంటున్నారు. ఇదే ఇప్పుడు సభ్య సమాజానికి పెద్ద తలవంపుగా నిలుస్తోంది. ఏమిటీ వికృత క్రీడ. ఎందుకు ఆ పైశాచిక ఆనందం. ఎదుటి వారు, అందులోనూ తోటి విద్యార్థులు ఆవేదన పడుతుంటే చూసి సంతోష పడటం దేనికి సంకేతం. ఇలాంటి చేష్టలు భావి విద్యార్థులకు ఎలాంటి సందేశం, సంకేతం పంపుతాయి? పేరెంట్స్ ను ఎంతగా ఆందోళనకు గురి చేస్తాయి? ర్యాగింగ్ బాధితుల మానసిక పరిస్థితి ఎలా ఉంటుంది? ర్యాగింగ్ అంటూ అతిగా వ్యవహరించే విద్యార్థుల భవిత ఏమిటీ? వీటి గురించి ఒక్క క్షణం ఆలోచన చేసే పరిస్థితి ఎప్పుడు వస్తుంది.

అసలు ర్యాగింగ్ అనే విష సంస్కృతి, వికృత క్రీడా ఎలా మొదలు అయింది అనేది ఓ ప్రశ్న. అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమయంలో దీనికి బీజం పడింది.1990 లో భారీ ఎత్తున ప్రైవేట్ వైద్య, ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటు జరిగింది. వైద్య కోర్సుల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరిగింది. అంతే. ఇక్కడ నుంచే జూనియర్ విద్యార్థుల పై ఆధిపత్యం ఆలోచన సీనియర్లకు వచ్చింది. స్నేహం బలోపేతం కోసం సరదాగా కాసేపు జూనియర్ విద్యార్థులను ఆట పట్టించడం ర్యాగింగ్ అంటూ ఓ నిర్వచనం చెప్పే సీనియర్ విద్యార్థులు దీన్ని ఓ సంప్రదాయంగా కూడా వివరించే పరిస్థితికి వచ్చారు. జూనియర్ విద్యార్థులపై సీనియర్ విద్యార్థుల జులుంకు ర్యాగింగ్ ఓ ప్రహసనంగా మారింది. ర్యాగింగ్ పై కళాశాలలో సరైన నిఘా లేకపోవడం కూడా సమస్యకు కారణం అయింది. విద్యార్థుల మధ్య రాష్ట్ర, ప్రాంత, కుల, మత అంశాలు కూడా ర్యాగింగ్ వైపు అడుగులు వేయించాయి. ఇది నెమ్మదిగా హాస్టల్స్ లోకి ప్రవేశించింది. ఫలితంగా జూనియర్, సీనియర్ విద్యార్థుల మధ్య గొడవలు కూడా పెరిగిపోతున్నాయి.

ర్యాగింగ్ చేయటం ఓ సరదా అని, కేవలం ఇది ఆట విడుపు మాత్రమేనంటూ కొందరు విద్యార్థులు చేసే వాదన ఎంత మాత్రం సమర్థనీయం కాదు. సరదా ఎంత క్లిష్టమైన పరిస్థితికి దారి తీస్తుందో గతానుభవాలు స్పష్టంగా చెప్పేశాయి. హద్దులు మీరి చేసిన వికృత ర్యాగింగ్ ల వల్ల సున్నితమైన మనసున్న విద్యార్థులు ప్రాణాలు తీసుకున్న ఘటనలు కోకొల్లలుగానే వున్నాయి. ఒకరిని శారీరకంగా, మానసికంగా వేధించటం అనాగరికమే. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ర్యాగింగ్ జాడ్యం కూకటి వేళ్ళతో పెకిల్లించి వేయాల్సిందే. ర్యాగింగ్ వల్ల విద్యార్థుల మానసిక పరిస్థితి మారిపోతోంది. ఇది విద్యపై ప్రభావం చూపుతోందని సర్వేలు తేల్చి చెబుతున్నాయి. ఆధిపత్యం కోసం సాగే ప్రయత్నం వికటించటం, అది ఆటవిక విధానం వరకు వెళ్ళటం ఇప్పటి ర్యాగింగ్ లో ఎక్కువ వెలుగు చూస్తోంది. విద్య కోసం వచ్చిన వారు అక్కడ విజ్ఞానం సంపాదించుకోవాలి. కానీ వికృత చేష్టలకే ఇప్పుడు కొందరు విద్యార్థులు ప్రాధాన్యత ఇస్తున్నారు. ర్యాగింగ్ వల్ల సాధించేది ఏమి లేదు. అది హద్దులు దాటితే ర్యాగింగ్ చేసిన విద్యార్థుల భవిష్యత్ చితికి పోవటం, భవిష్యత్ దెబ్బ తినటం ఖాయం. ఈ మాత్రం ఆలోచన కూడా కొందరు విద్యార్థులు చేయటం లేదు. తమ పిల్లలు భవిష్యత్ ఉజ్వలంగా ఉండాలని తల్లిదండ్రులు ఆశిస్తారు. కష్టాలు, నష్టాలు పక్కన పెట్టి పై చదువులకు పంపుతున్నారు. చదువుకోవటం కోసం వచ్చిన విద్యార్థులు మానవత్వం మరిచిపోయి, పేరెంట్స్ ఆశలు తుంగలోకి తొక్కుతూ పెడమార్గం పడితే ఆ బాధ ఎవరిదీ... ఇందులో సందేహం లేదు. అది తల్లిదండ్రులనే కుంగదిస్తుంది.ఆ కుటుంబ గౌరవం ఏం అవుతుంది? ర్యాగింగ్ చేయటం అంటే పెద్ద తప్పు చేయటమే. చట్ట విరుద్ధమైన పంథాను అనుసరించటమే. ఇప్పుడు దీన్ని విద్యార్థిలోకం గుర్తించాల్సిన అవసరం వుంది. చివరికి ఈ వికృత వైపరీత్యం స్కూల్స్ కు పాకుతున్న సందర్భం గతంలో వెలుగులోకి వచ్చాయి.

ర్యాగింగ్ ఇప్పుడు అగ్రదేశాలకు కూడా ఓ ఇబ్బందికరంగా మారింది. బ్రిటన్, ఆస్ట్రేలియా, ఇటలీ వంటి దేశాల్లో ర్యాగింగ్ ఓ పెద్ద సవాల్ అయింది. ఇక ఇండియా, నేపాల్, శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్ లలో ఇలాంటి ర్యాగింగ్ ఘటనలు తరచుగా వెలుగుచూస్తున్నాయి. ఉస్మానియా దంత వైద్య కళాశాలలో తాజాగా వెలుగు చూసిన ర్యాగింగ్ సంఘటనలో 12 మంది విద్యార్థులపై ఆరు నెలల సస్పెన్షన్ వేటు పడింది. అత్యంత గౌరవప్రదమైన వైద్య విద్య కోర్సులను చదువుతున్న విద్యార్థులే విచక్షణ విడిచి ర్యాగింగ్ వంటి రాక్షస విన్యాసాలు చేస్తే ఎలా? క్రమ శిక్షణ రాహిత్యానికి ఇది పరాకాష్ట కాదా? ర్యాగింగ్ ఈ పద్ధతిలో చేసినా అది క్షమించరాని నేరమే. ఇది విద్యార్థులకు ఓ సరదా అసలు కాకూడదు. ర్యాగింగ్ అనే పదం కూడా విద్యాసంస్థల దరికి చేరకూడదు. ఇలాంటి ఆలోచన గతంలో ప్రభుత్వాలు గట్టిగానే చేశాయి. ర్యాగింగ్ అడ్డుకోవటానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించాయి. కోర్టుల సూచనల మేరకు విద్యాసంస్థల్లో పేరెంట్స్ తో కలిపి యాంటి ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటయ్యాయి. అయినా ఈ ర్యాగింగ్ భూతం అప్పుడప్పుడు కోరలు చాచి విరుచుకుపడుతోంది. మెడికల్, ఇంజినీరింగ్ కాలేజీలకే ఇది పరిమితం కాలేదు. హాస్టల్స్ తో పాటు పాఠశాల విద్యాలయాల వరకు ఇది పాకింది. ర్యాగింగ్ కు సంబందించిన వివాదాలు చాలా మేరకు వెలుగులోకి రావు. ఆయా విద్యాసంస్థలే ఎక్కడికి అక్కడ వాటిని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నాయి. ఇది విద్యార్థుల భవిష్యత్ తో ముడి పడిన అంశం. పేరెంట్స్, అధికారులు, విద్యాసంస్థల అధినేతలు, పోలీసులు సమైక్య ప్రణాళికతో ముందుకు సాగితే తప్పా ఈ సమస్యకు పరిష్కారం లభించదు. ఇక విద్యార్థులు కూడా ర్యాగింగ్ అనే పదానికి అందనంత దూరం ఉండాలి. ర్యాగింగ్ అంటే సరదాగా చేసేది కాదు. ఓ విద్యార్థి పై అది మానసిక దాడి. ఇలాంటి నేరాలకు విద్యార్థిలోకం స్వస్తి పలికి స్నేహమేరా జీవితం అనే పద్ధతిలో మెలగాలి... అదే వారి భవిష్యత్ కు బంగారు బాటలు వేస్తుంది...



**- జీ. వెంకటరమణ,**
**సీనియర్ జర్నలిస్ట్.**

# చదువే సంపద




విద్య లేని వాడు వింత పశువు అన్నది నానుడి. చదువు పిల్లలకు తప్పని సరి. కానీ ఇప్పుడు చదువుకునే రోజులు పోయాయి. చదువుకొనే రోజులు వచ్చాయి. కేజీ మొదలు పీజీ వరకు లక్షలు ఖర్చు పెట్టాల్సిన రోజులు ఇవి. పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చిన ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యను ఎప్పుడో వ్యాపారంగా మార్చేశాయి. కరెన్సీ కట్టలు ముందు పెడితేనే స్కూల్స్ లో సిట్ ఇస్తున్న రోజులు ఇవి. ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి. అడ్మిషన్ అప్లికేషన్ తో మొదలవుతున్న ప్రైవేట్ స్కూల్స్ దోపిడీ స్పెషల్ కోచింగ్ వరకు సాగుతూనే వుంది. దీనిపై నియంత్రణ పేరుకు మాత్రమే కనిపిస్తుంది. ఇది బహిరంగ రహస్యం. పాలకులు, నేతలు, చివరికి కొందరు మంత్రులు ఈ విద్యా వ్యాపారంతో కోట్లకు కోట్లు గడిస్తూనే వున్నారు. పేద, మధ్య వర్గ ప్రజల పిల్లలకు చదువు ఓ పెద్ద ఆర్థిక భారం అయింది. దీన్ని ఎవ్వరు కాదనలేరు. అత్యంత సామాన్య ప్రైవేట్ స్కూల్ లో కూడా ఎల్ కేజీలో పిల్లలను చేర్చాలి అంటే కనీసం పదిహేను వేల నుంచి 25 వేల వరకు పెట్టాల్సివస్తోంది. ఇక డొనేషన్లు మాట సరే సరి. వీటికి ఎలాంటి రసీదులు వుండవు. స్కూల్ డెవలప్మెంట్, పుస్తకాలు, స్పోర్ట్స్, నెలసరి ఫీజులు, డ్రెస్, బ్యాగ్, బ్యాడ్జి, ఇతరాలను నెలసరి వారిగా వసూలు చేయటం ప్రైవేట్ స్కూల్స్ స్పెషల్టీ. ఒక్క ముక్కలో చెప్పాలి అంటే ఇప్పుడు విద్యా వ్యాపారం ఓ ఈజీ పాలసీ. నాలుగు గదులు ఉంటే చాలు. ఓ ప్రైవేట్ స్కూల్ పుట్టుకు వస్తోంది. వీటికి అనుమతి కూడా ఇట్టే వచ్చేస్తోంది. అందుకే ఇప్పుడు వీధి, వీధికి ఓ సూపర్ స్పెషల్టీ స్కూల్ పుట్టుకు వస్తోంది. పేద, మధ్య వర్గ ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అనేక విద్యా సంస్థలు ఏర్పాటు చేసింది. ఒకటవ తరగతి మొదలుకుని ఇంటర్ వరకు ప్రభుత్వ విద్యా సంస్థలున్నాయి. అయితే వీటి వైపు చూసేందుకు కూడా ప్రజలు ఇష్ట పడటం లేదు. ప్రభుత్వ స్కూల్స్ ను చూడగానే ఇక్కడ అసలు చదువులు సాగుతాయా అనే అనుమానం ప్రజలకుంది. శిథిలావస్థకు చేరుకున్న భవనాలు, అపరిశుభ్ర వాతావరణం, నిర్లక్ష్యమే భూషణంగా పెట్టుకుని వ్యవహరించే టీచర్లు, ఇరుకు గదులు, మురికి కూపంలా కనిపించే వాతావరణం. ప్రభుత్వ స్కూల్స్ లో 80 శాతం మేరకు ఇలాంటి పరిస్థితిలోనే కొనసాగుతున్నాయి. ఇప్పుడు ఆధునిక చదువులు వచ్చేశాయి. విద్యార్థులలో పోటీ తత్త్వం పెరిగింది. చదువుల తీరు మారింది. కంప్యూటర్ యుగం శర వేగం పుచ్చుకుంది. దీన్ని ప్రైవేట్ స్కూల్స్ ఇట్టే అందిపుచ్చుకున్నాయి. మారుతున్న ఆధునిక, సాంకేతిక విధానాలను అందుకోవటంలో అవి పరుగులు తీసాయి. దింతో పేరెంట్స్ దృష్టి ప్రైవేట్ విద్యా సంస్థ వైపు మళ్ళింది. అప్పులు చేసి, వున్న నగ, నట్రా త్యాగం చేసి ప్రైవేట్ స్కూల్స్ లో తమ పిల్లలు చదివేలా అడుగులు వేస్తున్నారు. పిల్లల చదువులు శక్తికి మించిన భారం అయినా భరిస్తున్నారు. పోటీ సమాజంలో తమ పిల్లలు నిలిచి భవిష్యత్ లో ఎదగాలి అంటే ప్రైవేట్ విద్యా సంస్థలే శరణ్యం అనే గట్టి నమ్మకం ఇప్పుడు పేరెంట్స్ లో నాటుకు పోయింది. ఇక ప్రైవేట్ విద్యా వ్యాపారంలో నలిగిపోతున్న వారు తప్పని సరి పరిస్థితిలో గవర్నమెంట్ స్కూల్స్ లో తమ పిల్లలను అయిష్టంగానే చదివిస్తున్నారు. ఇక ఫలితాల విషయంలోకి వస్తే పదవ తరగతి, ఇంటర్, ఇతర ముఖ్య కోర్సులకు సంబంధించిన వాటిల్లో ప్రైవేట్ విద్యా సంస్థలు రికార్డులు బ్రేక్ చేస్తున్నాయి.

గవర్నమెంట్ స్కూల్స్, ప్రైవేట్ స్కూల్స్ కు వున్న తేడా ఏమిటీ? ప్రజలు ప్రైవేట్ విద్యా సంస్థ వైపు మాత్రమే ఎందుకు ఆసక్తి చూపుతున్నారు? ఎందుకు ఆర్థిక భారం భుజం మీద వేసుకొని మోస్తున్నారు? అనే ప్రశ్నలకు విపులంగా సమాధానం చెప్పవలసిన అవసరం లేకుండా పోయింది. అదే విద్యా ప్రమాణాలు, వసతులు, విద్యా బోధన, టీచర్ల ప్రతిభ, క్రమశిక్షణ, నిబద్ధత, నిర్థిష్ట లక్ష్యాలు, విద్యార్థుల పై వ్యక్తిగత శ్రద్ధ. ఇలాంటి వ్యత్యాసాలు గవర్నమెంట్, ప్రైవేట్ విద్యా సంస్థల మధ్య స్పష్టంగా కనిపించడం సహజం. ప్రైవేట్ స్కూల్స్ ఉదయం ఏడున్నర నుంచి మొదలు అవుతుంటాయి. గవర్నమెంట్ స్కూల్స్ తొమ్మిది తర్వాత కానీ తెరుచుకోవు. విద్యార్థులు స్కూల్ కు దుమ్మా కొడితే పేరెంట్స్ కు వెంటనే ఆ సమాచారం అందిస్తున్నాయి ప్రైవేట్ స్కూల్స్. నెలలు తరబడి విద్యార్థి స్కూల్ కు రాకపోయినా పట్టించుకోవు గవర్నమెంట్ స్కూల్స్. ఇక రోజు వారీ హోం వర్క్, విద్యార్థికి సంబంధించిన ప్రతిభ, ప్రవర్తన వంటి విషయాలు ఎప్పటికి అప్పుడు పేరెంట్స్ మీటింగ్ ద్వారా ప్రైవేట్ విద్యా సంస్థలు వివరిస్తూ వస్తున్నాయి. గవర్నమెంట్ స్కూల్స్ లో ఇది మచ్చుకైనా కనిపించడం లేదు. విద్యా బోధనలోనూ రెండింటికి చాలా తేడా కనిపిస్తోంది. చదువుల్లో విద్యార్థి వీక్ ఎండ్ రిపోర్ట్ ప్రైవేట్ స్కూల్స్ ప్రత్యేకత అయితే ఏడాదికి ఒక్కసారి అయినా ఫలానా విద్యార్థి పరిస్థితి ఇది అంటూ సంబంధిత పేరెంట్స్ కు ఏ గవర్నమెంట్ స్కూల్ నుంచి సమాచారం రాదు. డిఎస్ సీ, బీ ఈడీ, ఎం ఈడీ వంటివి పూర్తి చేసిన ప్రతిభావంతులే గవర్నమెంట్ స్కూల్స్ లో టీచర్స్ గా వున్నా ఫలితం శూన్యం అవుతోంది. అన్నీ ప్రభుత్వ స్కూల్స్ ఇలాగే ఉన్నాయా అంటే వందలో ఓ పది, పదిహేను గవర్నమెంట్ స్కూల్స్ మంచి ఫలితాలు సాధించి ఆదర్శవంతంగా నిలుస్తున్నాయి. మిగితా 85 శాతం గవర్నమెంట్ స్కూల్స్ పరిస్థితి మాత్రం నానాటికి తీసికట్టుగానే సాగుతున్నాయి.

గవర్నమెంట్ స్కూల్స్ పరిస్థితి మారాలి. అందుకు విప్లవాత్మక విధానం అవసరం. ఇప్పుడు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. తెలంగాణలో మోడల్ స్కూల్స్ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. అక్కడితో ఆయన ఆగిపోలేదు. పేద, మధ్య వర్గ ప్రజలకు అందని ద్రాక్షగా కనిపించే పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు నడుం బిగించారు. రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో ఈ విద్యా విప్లవం సీఎం రేవంత్ రెడ్డి మొదలు పెట్టారు. డబ్బు వున్న వారికే చదువులు కాదు. అట్టడుగు వర్గాల పిల్లలకు కూడా నాణ్యమైన చదువులు అందుబాటులోకి తీసుకొని వస్తున్న రేవంత్ రెడ్డి ప్రయత్నాన్ని అందరూ అభినందించాల్సిందే. ఇది ఓ ఉద్యమంగా మారి తెలంగాణ వ్యాప్తంగా పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు అయితే పేద, మధ్య వర్గ ప్రజలు తమ పిల్లలను ఉన్నత చదువులకు పంపే ఆస్కారం ఏర్పడుతుంది. ఇది ఓ శుభ పరిణామం అవుతుంది. భవిష్యత్ అంతా ఇప్పటి చదువుల మీదే ఆధార పడి వుంది. ప్రపంచం ఆధునిక పోకడలతో కొత్త పుంతలు తొక్కుతోంది. ఈ నేపథ్యంలో ఆధునిక చదువులు అవసరం కూడా పెరిగింది. ఈ విషయం గుర్తించిన సీఎం ఇప్పుడు ఓ ప్రయోగం మొదలు పెట్టారు. వేయి మైళ్ళ ప్రయాణం అయినా ఒక్క అడుగుతోనే మొదలు అవుతుంది. ఆరుట్లలో ఏర్పాటు అయిన పబ్లిక్ స్కూల్ తరహాలో తెలంగాణ మొత్తం పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు అయ్యే మార్గాన్ని సీఎం ఇప్పుడు సుగమం చేశారు. విద్య ఉంటేనే ప్రగతి సాధ్యం అవుతుంది. ప్రభుత్వాలు ప్రజలకు ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేసినా దక్కని ఫలితం నాణ్యమైన విద్య వల్ల సాధ్యం అవుతుంది. ఇంటికి ఒక్కరు ప్రతిభావంతులు అయితే ఆ కుటుంబం ఎదుగుదల దిశగా అడుగులు వేస్తుంది. కుటుంబ వ్యవస్థ ఆర్థిక బలం పుంజుకుంటే అది సమాజ వికాసం వైపు పరుగులు తీస్తుంది. వెరసి రాష్ట్రం, దేశం పురోభివృద్ధికి నాంది ప్రస్థానం అవుతుంది. అన్ని దానాలలోకి అన్నదానం గొప్పది అంటారు పెద్దలు. అంత కన్నా విలువ అయింది విద్యాదానం. అన్నం పెడితే ఒక్క పూట ఆకలి మాత్రమే తీరుతుంది. విద్యా దానం వల్ల ఆ కుటుంబం, సమాజం బాగు పడుతుంది. అందుకే చదువు ఓ సంపద అవుతుంది.



**గడ్డం కృష్ణమూర్తి**
**అసోసియేట్ ఎడిటర్, మహా పత్రిక**

# చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ వెంకటేష్ గౌడ్




**మొయినాబాద్ మహా:** మండలంలోని బాకారం గ్రామంలో అంగన్వాడీ మరియు యంపిపిఎస్ పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగింది. సర్పంచ్ వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి వారి విద్యా ప్రయాణానికి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యకు అధిష్ఠాన దేవత అయిన శ్రీ సరస్వతి దేవి ఆశీస్సులు ప్రతి విద్యార్థిపై ఉండాలని చిన్నారులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థులు తమ కుటుంబానికి గ్రామానికి పాఠశాలకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని సూచించారు. అక్షరాభ్యాసం అనేది కేవలం అక్షరాలు దిద్దడం మాత్రమే కాదు జ్ఞాన ప్రపంచంలోకి వేసే తొలి అడుగు అని పేర్కొన్నారు. ఈ చిన్న అడుగులే భవిష్యత్తులో గొప్ప విజయాలకు బాటలు వేస్తాయని తెలిపారు. క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి చిన్నారి నాణ్యమైన విద్యను పొందేలా పాఠశాల ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి రాధిక రాఘవరెడ్డి ఉమారాణి బిక్షపతి గౌడ్ బందీ అనిల్ కుమార్ రాయనోళ్ల ఉపేందర్ యాదవ్, కొండకల్ల రవి,మడి దినేశ్ రెడ్డి, మరియు కొండకల్ల శ్రీకాంత్ కొండకల్ల మహేందర్ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మాస్టర్ భాస్కర్ రెడ్డి ఏంపిపిస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాధిక అంగన్వాడి టీచర్లు వనజ నిర్మల మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ రంగారెడ్డి జిల్లా సభ్యులగా బేగరి రాజు నియామకం

- నియామక పత్రం అందజేసిన రంగారెడ్డి జిల్లా షెడ్యూల్,కులాల అభివృద్ధి శాఖ సూపర్డెంట్ యన్ చంద్రశేఖర్



**మొయినాబాద్ మహా** : మొయినాబాద్ మండలంలో నాడు సురంగల్ గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నేడు రంగారెడ్డి జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా బేగరి రాజు ను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నియమించడం జరిగింది. గత 15 సంవత్సరాలుగా ఎస్సీ,ఎస్టీ విద్య, వైద్యం సమస్యలు పరిష్కారం చేయాలని ప్రజల అభివృద్ధి చెందాలని బడుగు బలహీన వర్గాల పేద ప్రజల అభ్యున్నతికై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి లోబడి రాజ్యాంగం ప్రకారం రావలసిన హక్కుల కోసం పోరాటం చేసి అనేక సమస్యలను పరిష్కారం చేసినటువంటి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజును గుర్తించి మొయినాబాద్ మండలం సురంగల్ గ్రామానికి చెందిన బేగరి రాజు ను రంగారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్& కమిటీ సభ్యుడిగా ఎన్నుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని బేగరి రాజు పేర్కొన్నారు ఈ సందర్భంగా తను చేసిన సేవలను గుర్తించి ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటర్ కమిటీ సభ్యునిగా నియమించినందుకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి అధికారులకి సహకరించిన అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అసైన్డ్ భూముల సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్ పాల్గొన్నారు

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..



**రాజేంద్రనగర్ మహా** ; రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండలం చౌదర్ గూడా రెవెన్యూ పరిధిలో సుమారు 250 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. అందులో 20 ఎకరాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం 200 కోట్ల వ్యయంతో నిర్మాణం తలపెట్టిన రెసిడెన్షియల్ స్కూల్ కి సంబంధించిన 20 ఎకరాల స్థలాన్ని మండల ఎమ్మార్వో అమరలింగం గౌడ్, ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు రూపకల్పన చేశారు. స్కూల్ నిర్మాణానికి సంబంధించిన మౌలిక వసతులు, రోడ్ కనెక్టివిటీపై అధికారులతో కలిసి చర్చించారు. రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులతో స్వయంగా మాట్లాడారు. భూమి కోల్పోతున్న రైతులకు ప్రత్యామ్నాయంగా మరోచోట వారికి అనువైన ప్రభుత్వ భూమిని కేటాయించేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే హామీతో రైతులు సానుకూలంగా స్పందించారు దీంతో రోడ్డు సమస్య అక్కడికక్కడే పరిష్కారం అయ్యింది. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులు, పార్టీ నాయకులు దూడల వెంకటేష్ గౌడ్, చంద్రారెడ్డి, మహేందర్ రెడ్డి, ఇస్తారి,మహేందర్ ముదిరాజ్, జిల్లా ఆనంద్, శ్రీకాంత్ గౌడ్,నిరటి శేఖర్ కుమార్ గౌడ్, శివాజీ, , మల్లికార్జున్,శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి

- చట్టాలపై అవగాహన పెంచుకోండి
- జూలూరుపాడు ఎస్సై ఎన్ జీనత్ కుమార్ జూలూ



**రుపాడు, మహా**: మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జూలూరుపాడు ఎస్సై జీనత్ కుమార్ విద్యార్థులను కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎస్సై జీనత్ కుమార్ విద్యార్థులకు గంజాయి, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. అలాగే పిల్లల భద్రత కోసం రూపొందించిన పోక్సో చట్టం యొక్క ముఖ్య ఉద్దేశాలు, పిల్లల రక్షణ గురించి విద్యార్థులకు వివరించారు. మంచి స్నేహాలను ఎంచుకొని, క్రమ శిక్షణతో చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. పట్టుదలతో చదువుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అదే విధంగా జిల్లా ఎస్పీ ఆదేశానుసారం ప్రభుత్వ పాఠశాలల పరిసర ప్రాంతాలలోని దుకాణాలను ఎండిపిఎస్ డాగ్ స్క్వాడ్ తో తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి లక్ష్మీనరసయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆలేరుకు మంత్రి సీతక్క

**యాదాద్రి భువనగిరి జూన్ 19 మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరుకు రాష్ట్ర మంత్రి సీతక్క ఈనెల 20న రానున్నారుఆలేరు ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో రుగు మంత్రి సీతక్క సభ ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్ శుక్రవారం పరిశీలించారు, ఈ సభ సంబంధించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సత్యంజనేయ ప్రసాద్, ఎం పి ఓ అనురాధ,మేనేజర్ జగన్ మోహన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 87 కోట్ల విలువైన సీఆర్ఎఫ్ రోడ్ల అభివృద్ధి

- జిల్లాలో రోడ్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు
- తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లు గేమ్ ఛేంజర్‌గా మారనున్నాయి : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా**: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో చేపట్టిన, పూర్తయిన సుమారు రూ.87 కోట్ల విలువైన సెంట్రల్ రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (CRF) రోడ్ల పనులకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి, రాష్ట్ర రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితో కలిసి శుక్రవారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... తిమ్మాపూర్ గ్రామానికి వివిధ ప్రాంతాలతో మెరుగైన రహదారి అనుసంధానం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ నిధులతో సుమారు రూ.100 కోట్ల వ్యయంతో పలు రహదారి నిర్మాణ పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. కొంగర, రావిరాల, శ్రీశైలం రోడ్డు, లాచునూరు, అవరమియగూడెం, జబార్‌గూడ, ఎలిమినేడు, కప్పాడు, తుర్కగూడెం, చర్లపటేల్‌గూడెం, ఇబ్రహీంపట్నం రోడ్డు, గుమ్మడవెల్లి, మీర్‌ఖాన్‌పేట, కుర్మిద్ద తదితర ప్రాంతాలకు మెరుగైన రహదారి అనుసంధానం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా మాదాపూర్, బేగంపేట్ ప్రాంతాలతో కూడా కనెక్టివిటీ పెంచే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. రంగారెడ్డి జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడితే గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న ఈ ప్రాంతం పట్టణీకరణ దిశగా వేగంగా అభివృద్ధి చెందుతోందని, ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

**తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లు...**
దేశవ్యాప్తంగా ప్రతిపాదించిన బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుల్లో భాగంగా తెలంగాణకు మూడు హైస్పీడ్ రైలు కారిడార్లు ప్రతిపాదించబడినట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. హైదరాబాద్-పూణే, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై మార్గాల్లో బుల్లెట్ ట్రైన్ల ఏర్పాటుకు ప్రాథమిక అంచనా వ్యయం సుమారు రూ.5 లక్షల కోట్లు కాగా, భూసేకరణ వ్యయాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇది రూ.10 లక్షల కోట్ల వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్ కారిడార్లకు సంబంధించిన సర్వే పనులు కొనసాగుతున్నాయని, సర్వే మరియు డీపీఆర్ (DPR) పూర్తైన వెంటనే టెండర్ల ప్రక్రియ చేపట్టి పనులను వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. ఈ మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారనున్నాయని అభిప్రాయపడ్డారు. అలాగే హైదరాబాద్ చుట్టుపక్కల మరో రింగ్ రోడ్డు ఏర్పాటు చేసే దిశగా కూడా ఆలోచనలు జరుగుతున్నాయని, ఉత్తర హైదరాబాద్ ప్రాంతంలో భూసేకరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.20 వేల కోట్ల నుంచి రూ.25 వేల కోట్ల వరకు వ్యయం అయ్యే అవకాశం ఉందన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని రంగారెడ్డి జిల్లా గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, ఈ ప్రాంత అభివృద్ధికి రహదారి అనుసంధానం అత్యంత కీలకమని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృషితో ఈ ప్రాంతానికి కేంద్ర నిధుల ద్వారా రూ.100 కోట్ల విలువైన రహదారి పనులు మంజూరైనట్లు తెలిపారు. గతంలో కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు అందకపోవడం వల్ల కొన్ని రహదారి పనులు ఆలస్యమైన విషయం వాస్తవమేనని అంగీకరించిన మంత్రి, ఇకపై అలాంటి పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కొంగర, రావిరాల, తిమ్మాపూర్, లాచునూరు, అవరమియగూడెం తదితర ప్రాంతాలకు సంబంధించిన అన్ని రహదారి నిర్మాణ పనులను తక్షణమే సమీక్షించి, రాబోయే కొద్ది నెలల్లో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రంగారెడ్డి జిల్లా, ముఖ్యంగా కందుకూరు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర రోడ్లుభవనాల శాఖ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సబిత ఇంద్రారెడ్డికి ఎమ్మెల్యే రంగారెడ్డి బహిరంగ లేఖ.!

- పథకాలకు అర్హత కలిగి ఉంటే లబ్ది పొందండి...
- వాస్తవాలు తెలుసుకోవాలన్న ఎమ్మెల్యే రంగారెడ్డి
- ఏవైనా సలహాలిచ్చినా, వాటిని సీఎం దృష్టికి తీసుకెళ్తా..
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న బహిరంగ లేఖ



**ఇబ్రహీంపట్నం జూన్ 19 మహా**:రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పథకాలు అమలుకావట్లేదని పదేపదే మాట్లాడుతున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వాస్తవాలను తెలుసుకోవాలంటూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, బహిరంగ లేఖ రాశారు. బహిరంగ లేఖ పొలిటికల్ సర్కిల్ లో హాట్ టాపిక్ గా మారి చర్చనీయాంశమైయ్యింది. సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. సబితా ఇంద్రారెడ్డిని వదినగా సంబోధిస్తూ..విడుదల చేసిన లేఖ ఆసక్తిగా ఉండడంతో ఇది సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చేసిన విన్నపం... రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పథకాలు అమలు కావట్లేదని పదేపదే మాట్లాడుతున్న మా వదినమ్మ సబితా ఇంద్రారెడ్డికి బహిరంగ విన్నపం, ప్రభుత్వ పథకాలు అందడంలేదని ఇటీవల తరచుగా ఎక్కడికి వెళ్ళినా మీరు మాట్లాడుతున్నారు. అందుకు మన ప్రియతమ ముఖ్యమంత్రి, ఆడబిడ్డలందరికీ అన్నాతమ్ముడిగా రేవంత్ రెడ్డి పంపే 'చీర సారె' మీకూ పంపిస్తారు. వారు పంపించిన "ఇందిరమ్మ చీర" ధరించి, ఇంటి నుంచి బయలుదేరండి. బయటికి వచ్చి బస్సెక్కి మీరు కావాల్సిన చోట దిగండి. "మహాలక్ష్మి పథకం" కింద ఆధార్ కార్డు చూపిస్తే, బస్సులో మిమ్మల్ని ఒక్క రూపాయి ఎవరూ అడగరు. ఒక వేళ రేషన్ కార్డు ఉంటే బస్సు దిగగానే రేషన్ దుకాణానికి వెళ్ళండి. అక్కడ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందించే "సన్నబియ్యం" కూడా తీసుకోండి. అదే మార్గంలో మహిళా సంఘాలను కలవండి. అవసరమైతే అందులో చేరి, ఇందిరా మహిళా పథకం కింద ఒక్కో సంఘానికి వడ్డీ లేకుండా అందిస్తున్న "రూ. 10 లక్షల రుణ సదుపాయాన్ని" ఉపయోగించుకోవచ్చు. మీకు సంబంధించిన వారెవరైనా బిడ్డ పెళ్లి చేస్తే, "కళ్యాణలక్ష్మి" కింద అందిస్తున్న లక్ష 116 రూపాయల చెక్కు ఇప్పించండి. వారికి ఒక వేళ గృహవసతి లేని పక్షంలో ఇప్పటికే తొలివిడత పూర్తి అయినందున ఆ ఆడబిడ్డ పేరునే రానున్న రెండో విడత జాబితాలో "ఇందిరమ్మ ఇల్లు" ఇప్పించండి. సాయంత్రం ఇంటికి చేరాక "గృహజ్యోతి పథకం" కింద 200 యూనిట్ల వరకు అందుతున్న ఉచిత విద్యుత్ తో టీవీ, ఫ్యాన్ ఆన్ చేసి కాసేపు విశ్రాంతి తీసుకోండి. తర్వాత వంటగదిలో 'మహాలక్ష్మి' పథకం కింద 500 రూపాయలకే వస్తున్న ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ పై ఇష్టమైన వంటలు కూడా తయారు చేసుకునే అవకాశం ఉంటుంది.

**పథకాలకు అర్హత కలిగి ఉంటే లబ్ది పొందండి...**
ఇలా పథకాల విషయంలో అవగాహన లేకున్నా, అనుమానం కలిగినా అక్కడికి వెళ్లి, స్వయంగా పరిశీలించి అర్హత కలిగి ఉంటే మీరూ లబ్ధిపొందండి. అప్పుడు రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వ పథకాలు అమలవుతున్నాయా లేదా అనే విషయంలో మీకు స్పష్టత వస్తుందని ఆశిస్తున్నాను. ఇవే కాకుండా ప్రజలకు మంచే చేసే విషయంలో మీరు ఇంకా ఏవైనా సలహాలిచ్చినా, వాటిని సీఎం దృష్టికి తీసుకువెళ్తామని మీకు విజ్ఞప్తి చేస్తున్నానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు.

# విచ్చలవిడిగా బెల్టు షాపులు

- నిద్రావస్తలో ఎక్సైజ్ అధికారులు



**దమ్మపేట ,మహా** : ప్రభుత్వం మద్యం అమ్మకాలను క్రమబద్ధీకరిస్తున్నా, జిల్లాలో బెల్టు షాపులు మాత్రం యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరకు మద్యం అమ్మడం, అర్ధరాత్రి వరకు విక్రయాలు, మైనర్లకు సైతం సరఫరా చేస్తున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు నిద్రావస్థలో ఉన్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఊరూరా బెల్టు షాపుల హవా**
పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సైతం బెల్టు షాపులు రెచ్చిపోతున్నాయి. వైన్షాపులకు దగ్గర్లో, రహదారుల పక్కన, ఇళ్ల ముందు మూటల్లో మద్యం బాటిళ్లు దాచి అమ్ముతున్నారు. క్వార్టర్ బాటిల్ పై ₹20 నుంచి ₹50 వరకు అదనపు ధర వసూలు చేస్తున్నారు. రాత్రి 10 దాటినా తలుపులు తీసే ఉంచి అక్రమ విక్రయాలు జరుపుతున్నారు.

**అధికారుల మౌనం - మామూళ్ల గుసగుసలు***
బెల్టు షాపులపై స్థానికులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. "ఫోన్ చేస్తే వస్తామంటారు, కానీ దాడులు మాత్రం ఉండవు" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెల్టు షాపుల నిర్వాహకుల నుంచి నెలవారీ మామూళ్లు అందుతుండటంతోనే ఎక్సైజ్ సిబ్బంది కళ్లు మూసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. "మామూళ్ల మత్తులో జోగుతున్న వైనం" అంటూ ప్రజలు మండిపడుతున్నారు.

**ప్రభుత్వ ఆదాయానికి గండి**
బెల్టు షాపుల వల్ల ప్రభుత్వానికి రావాల్సిన పన్ను ఆదాయం గల్లంతవుతోంది. నాణ్యత లేని మద్యం, ప్యాకెట్లు మార్చి సరఫరా చేయడం వల్ల ప్రజారోగ్యం కూడా ప్రమాదంలో పడుతోంది. గతంలో అక్రమ మద్యం సేవించి మృతి చెందిన ఘటనలు ఉన్నా అధికారులు మాత్రం కఠిన చర్యలు తీసుకోవడం లేదు.

**ప్రజల డిమాండ్**
బెల్టు షాపులపై ఉక్కుపాదం మోపాలని, బాధ్యతగా వ్యవహరించని ఎక్సైజ్ అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అర్ధరాత్రి దాకా తనిఖీలు, సీసీ కెమెరాల నిఘా, రివార్డుల ప్రకటన ద్వారా అక్రమాలను అరికట్టాలని సూచిస్తున్నారు.ఈ అంశంపై ఎక్సైజ్ అధికారులను వివరణ కోరగా, "ఫిర్యాదులు వస్తే వెంటనే దాడులు చేస్తాం. బెల్టు షాపులపై ప్రత్యేక నిఘా ఉంది" అని సమాధానమివ్వడం గమనార్హం.

# బూర్గంపహాడ్‌లో పీడీఎస్ బియ్యం పట్టివేత

**బూర్గంపహాడ్, మహా**: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ (రేషన్) బియ్యం లారీని పోలీసులు పట్టుకున్నారు. బూర్గంపహాడ్ ఎస్సై మేడ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాధారణ వాహన తనిఖీల సందర్భంగా ఈ అక్రమ రవాణా వ్యవహారం వెలుగులోకి వచ్చింది.అనుమానాస్పదంగా కనిపించిన ఒక లారీని ఆపి తనిఖీ చేయగా అందులో సుమారు 28 నుంచి 30 టన్నుల వరకు పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద పేదలకు పంపిణీ చేయాల్సిన బియ్యాన్ని అక్రమంగా ఇతర రాష్ట్రానికి తరలిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్ ఇచ్చిన సమాచారం మేరకు లారీ ఆంధ్రప్రదేశ్ నుంచి ఛత్తీస్‌గఢ్‌కు వెళ్తున్నట్లు తెలిసింది. బియ్యం రవాణాకు సంబంధించిన సరైన పత్రాలు లేకపోవడంతో లారీని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు. బియ్యం ఎక్కడ లోడ్ చేశారు, ఎవరి ఆదేశాలతో రవాణా చేస్తున్నారు, ఈ వ్యవహారం వెనుక ఉన్న ప్రధాన నిర్వాహకులు ఎవరు అనే అంశాలపై విచారణ కొనసాగుతోంది. ప్రభుత్వ పథకాల బియ్యాన్ని అక్రమంగా తరలించే ప్రయత్నాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.



# విత్తన షాపులలో టాస్క్ ఫోర్స్ తనిఖీలు

**విత్తన అమ్మకాలపై ప్రత్యేక నిఘ**

కారేపల్లి, మహా: నకిలీ విత్తనాలు అరికట్టడం కోసం పోలీస్ వ్యవసాయ శాఖ సంయుక్త అధికారులతో ప్రభుత్వ ఏర్పాటుచేసిన మండల టాస్క్ ఫోర్స్ టీం శుక్రవారం కారేపల్లి మండలంలోని వివిధ విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. కారేపల్లి ఎస్సై బైరు గోపి, ఏవో బట్టు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో విత్తన దుకాణాల తనిఖీ చేసి విత్తనాల శాంపిల్స్ సేకరించారు. విత్తన స్టాక్ ను, స్టాక్ రిజిస్టర్లు, బిల్లు బుక్ లను వారు పరిశీలించారు. తగిన పత్రాలు లేకుండా విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని టాస్క్ ఫోర్స్ అధికారులు విత్తన దుకాణదారులను ఆదేశించారు. గ్రామాలలో తిరుగుతూ విత్తనాలు అమ్మే వారి వివరాలు పోలీస్ శాఖ తెలియజేయాలని వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# సమస్యలను పరిష్కరిస్తాం..

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాసరెడ్డి**

**రాజేంద్రనగర్ మహా;** మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో పలు కాలనీలో బస్తీ సమస్యలపై బిజెపి నాయకులతో కలిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం పర్యటించారు.వాంబే కాలనీలో వేసవి కాలంలో నీటి సమస్య ఎక్కువగా ఉందని బస్తీ వాసులు రాష్ట్ర కార్యవర్గ సభ్యుల తోకల శ్రీనివాసరెడ్డికి మొరపెట్టుకున్నారు. నీటి కొరతకు సంబంధించిన అధికారులతో మాట్లాడి నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. భూగర్భ డ్రైనేజ్ వ్యవస్త అస్తవ్యస్తంగా ఉండడంతో డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా మరమ్మతులు చేయాలన్నారు. త్వరగా సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రజా సమస్యల పై బిజెపి నాయకులు దృష్టి సారించాలన్నారు. ప్రజలు తమ ఇంటి పరిసర లలో చెత్త వేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి రెడ్డి, అడికే జనార్ధన్, సంతోష్ గౌడ్, తలారి చిన్న, శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మీ శోభ, బబ్లూ, పృధ్వీ రాజ్, అరుణ్,మజర్ భాయ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# స్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..

**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ మండలంలోని నానాజీపూర్ రెవెన్యూ పరిధిలో నూతన పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ను యజమాన్యం, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి తో కలిసి స్కూల్ ను శుక్రవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు కలలు కనండి, గొప్ప కలలను కనండి, ఉన్నతమైన లక్ష్యాలను సాధించండి. ఒక విద్యార్థి, ఒక ఉపాధ్యాయుడు, ఒక పుస్తకం, ఒక కలం ప్రపంచాన్ని మారుస్తుంది. పాఠశాల యజమాన్యంతో పాటు తల్లిదండ్రులు కూడా సమానమైనటువంటి శ్రద్ధ తీసుకొని పిల్లల భవిష్యత్తుకు తోడ్పాటు అందించాలన్నారు.ఇలాంటి నూతన మంచి మంచి స్కూల్లో రావడంతో విద్యార్థులు ఆసక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పల్లవి మేనేజ్మెంట్ సభ్యులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు

రాజేంద్రనగర్, మహా: భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, దేశాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ, మాజీ కార్పొరేటర్ టి. ప్రేమ్‌దాస్ గౌడ్, ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, సుధాకర్ గౌడ్, ఎస్. జైపాల్, బాషా శ్రీనివాస్, బొల్లా వెంకటేష్, కాశిగారి యాదగిరి, లక్ష్మారెడ్డి, గట్టయ్య, ఓం ప్రకాష్, సిహెచ్. గోపాల్, ఎం. శ్రీనివాస్, అనంతం గౌడ్, మల్లేష్, అనిల్, వెంకటేష్ ముదిరాజ్, అజయ్, శివ, శ్రీనివాస్, రత్నం, రాజు, జగదీష్, జగన్, కృష్ణ, కిరణ్, నరసింహాతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## సేవ్ మణుగూరు పోరాటాన్ని జయప్రదం చేయాలి..

- పీకేఓసీ డీప్‌సైడ్ బ్లాక్ సింగరేణికే కేటాయించాలి..
- ఏఐటియుసి నేత రామ్ గోపాల్

**మణుగూరు, మహా** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియాలోని పీకేఓసీ డీప్‌సైడ్ ఎక్స్‌టెన్షన్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించి, మణుగూరు ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు మూసివేయక ముందే విస్తరణ అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంబంధిత ఉన్నతాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి వై రామ్ గోపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఖనిజ అభివృద్ధి, నియంత్రణ చట్టం ద్వారా దేశంలోని బొగ్గు బ్లాకులను ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు మార్గం సుగమం చేసిందన్నారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టానికి మద్దతు తెలపడం వల్లే పార్లమెంటులో చట్టం ఆమోదం పొందిందని విమర్శించారు. దాని ఫలితంగానే సత్తుపల్లి, కోయగూడెం ప్రాంతాల్లో బొగ్గు బ్లాకులు ప్రైవేటు సంస్థలకు దక్కాయని, ఇప్పుడు మణుగూరులోని పీకేఓసీ డీప్‌సైడ్ బ్లాక్ కూడా వేలానికి రావడం ఆందోళన కలిగించే విషయమన్నారు. 1974లో మణుగూరులో సింగరేణి ప్రారంభమైన తర్వాత ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందని, బొగ్గు పరిశ్రమ ఆధారంగానే మణుగూరు పట్టణంతో పాటు పలు సంస్థల్లో వేలాదిమందికి ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. ప్రస్తుతం పీకేఓసీ డీప్‌సైడ్ బ్లాక్ ప్రైవేటు సంస్థలకు వెళ్తే రెండు వేల నాలుగు వందల మంది సింగరేణి కార్మికులు, మూడు వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉపాధికి దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. మణుగూరు ప్రాంతం ప్రభుత్వ పరిరక్షిత ప్రాంతమని, ప్రభుత్వ రంగ సంస్థ ద్వారానే బొగ్గు తవ్వకాలు జరగాలని డిమాండ్ చేశారు. సంస్థ అభివృద్ధి, కార్మిక సంక్షేమం కోసం సేవ్ మణుగూరు నినాదంతో పోరాట కార్యక్రమాలు చేపడుతున్నామని, సమస్య తీవ్రతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు సింగరేణి యాజమాన్యం గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఉద్యమంలో భాగంగా ఈ నెల 22, 23 తేదీల్లో నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి నాయకులు, శాసనసభ్యులు హాజరవుతున్నారని, కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, మేధావులు, వ్యాపార వర్గాలు, విద్యార్థులు, యువకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, జి శ్రీనివాసరావు, ఉడుత శివకుమార్, దండు విజయ్ కుమార్, దరిపెల్లి వెంకటేశ్వర్లు, ఎస్ కె వలి, సందీప్, కార్తీక్ లోద్, నర్సయ్య, బైరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో
# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**ఆదిలాబాద్ మహా :** ఏఐసీసీ అగ్రనాయకులు లోకసభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రాహుల్ చేస్తున్న సేవలను కొనియాడారు.కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఆయన క్యాంపు ఆఫీస్ లో సంబరంగా రాహుల్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ద్వేషాన్ని అంతం చేసి, ప్రజలను ఏకం చేయడానికి కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేసిన భారత్ జోడో యాత్ర ఒక భారీ ప్రజా ఉద్యమంగా అభివర్ణించారు. ప్రజాసంక్షేమాన్ని కాంక్షించే రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి గా చేసేవరకు కాంగ్రెస్ శ్రేణులమంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, ఎస్టీ సెల్ చైర్మన్ సిడ్మకే ఆనంద్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇజ్జగిరి సంజయ్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఖిజార్ పాషా, కౌన్సిలర్లు అన్నపూర్ణ, జిషాన్,మేహబూబ్ నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, శాంతన్ రావు, సుధాకర్ గౌడ్, రామ్ కుమార్, గుడిపెల్లి నగేష్, దీపక్ రావు, గౌతమ్ రెడ్డి, సింగిరెడ్డి రాంరెడ్డి,,రఫిక్, కేతిరెడ్డి సురేందర్ రెడ్డి,దాసరి ఆశన్న, పుంద్రు నరేష్ రెడ్డి, రాంరెడ్డి, మౌసిన్, అతిక్, నర్సిములు, అశోక్, సుకెందర్ రెడ్డి, సాహెబ్ రావు ,జుబేదా, షబానా, జమున బాయి,రమ పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**మణుగూరు, మహా** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలోని టిడిపి సెంటర్‌లో ఆటో డ్రైవర్లకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, మోటారు వాహనాల చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని మణుగూరు పోలీసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ రవుఫ్ ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు.ఆటో డ్రైవర్లు నిర్ణీత పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని సూచించారు. అలాగే ప్రతి ఆటోకు సంబంధించి ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ పత్రాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. మోటారు వాహనాల చట్టాలను ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా మద్యం సేవించి ఆటో నడిపితే కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జయంతి



**యాదాద్రి భువనగిరి జూన్ 19 మహా** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారుకాంగ్రెస్ పార్టీ ఆలేరు మండల అధ్యక్షులు గంధమల అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి తో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ భర్త కాంగ్రెస్ నాయకులు బీజన భాస్కర్, వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, పలువురు కౌన్సిలర్లు, ఆంజనేయులు, జూకంటి సంపత్, కో ఆప్షన్స్ సభ్యులు చింతకింది మురళి, శమంత రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మల్లెల శ్రీకాంత్, మార్క శ్రీనివాస్ రెడ్డి, దూసర మురళి, లోకేష్ తో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు ప్రతి నెల జీతాలు చెల్లించాలి

- పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గోపాలరావు డిమాండ్



**జూలూరుపాడు, మహా**: గ్రామపంచాయతీ కార్మికులకు ముఖ్యమంత్రి ప్రకటించినట్లుగా ప్రతి నెల ఒకటవ తేదీ నాడు గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలు చెల్లించాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల పరిధి మాచినేని పేట తండా, గుండెపుడి, సూరారం గ్రామపంచాయతీకార్యదర్శులకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 73 షెడ్యూల్ జీవోలను రద్దు చేస్తూ, మూడు జోన్లుగా చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కొత్త వేతనాలను పెంపుదల ప్రకటించారని, ఈ వేతనాల పెంపుదల జీవో 6ను విడుదల చేస్తూ గెజిట్ ముద్రించారని, గ్రామ పంచాయతీ వర్కర్లను కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వర్కర్ల గా గుర్తించి, పెంచిన జీతాలను వర్తింపచేయాలని డిమాండ్ చేశారు .అతి తక్కువ వేతనాలతో కడు దుర్భరమైన జీవితాలు గడుపుతున్న కార్మికులకు కొత్త జీవోలు అమలు కాకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని గోపాలరావు కోరారు. అదే విధంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచి, పని భారం తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో వినోద్, విజయ, ఈర్యా, నాగేశ్వరరావు నాగమ్మ, చంద్రమ్మ, క్రిష్ణయ్య, వెంకటేశ్వర్లు, అక్కమ్మ, జమున, సునీత తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు శుభవార్త పారదర్శకంగా యూరియా పంపిణీకి యాప్ సిద్ధం

**పాలకుర్తి, జూన్ 19** పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం పాలకుర్తి మండలంలోని వానాకాలం2026 సీజన్ దృష్ట్యా రైతులకు యూరియాను మరింత పారదర్శకంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా జూన్ 20వ తేదీ నుండి యూరియా బుకింగ్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. రేపు జిల్లా కలెక్టర్ కోయ హర్ష చేతుల మీదుగా ఈ యాప్‌ను లాంచనంగా ప్రారంభించనున్నారు.ఈ సందర్భంగా పాలకుర్తి మండల వ్యవసాయ అధికారి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పాలకుర్తి మండలంలో ఇప్పటికే 67.5 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు.అవసరానికి తగ్గట్టుగా రైతులు ముందుగానే పెద్ద ఎత్తున యూరియాను నిల్వ ఉంచుకోకుండా, తమకు అవసరమైన సమయంలో మాత్రమే యాప్ ద్వారా బుక్ చేసుకోవాలని కోరారు.

ఒకసారి యూరియా పొందిన రైతు, తిరిగి మరోసారి పొందాలంటే 15 రోజుల విరామం తప్పనిసరి. యాప్‌లో బుక్ చేసుకున్న తర్వాత, రైతులు తమకు నచ్చిన ఎరువుల దుకాణంలో యూరియాను పొందవచ్చు.

ఎరువుల కొరత లేదని, రైతులందరూ యాప్ సేవలను సద్వినియోగం చేసుకొని, ముందస్తు కొనుగోళ్ల ఆందోళన వీడాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.



## త్యాగాలకు వారసుడు... ప్రజాస్వామ్య ప్రేమికుడు

- ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు
- జిల్లా కాంగ్రెస్ సెక్రెటరీ కల్లేపల్లి సదానంద్
- మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్

**కుషాయిగూడ, మహా** : త్యాగాలకు వారసుడు, ప్రజాస్వామ్య ప్రేమికుడు, జన గణన సేవకుడు, భావి భారత నాయకుడు రాహుల్ గాంధీ" అని కల్లెపెల్లి సదానంద్, శాంతి కోటేష్ గౌడ్ అన్నారు.శుక్రవారం రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్ ప్రధాన కూడలి అంబేద్కర్ చౌరస్తాలో. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి సదానందం . జవహర్ నగర్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ ఆధ్వర్యంలో. కేకును కట్ చేసి రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాటసారులకు, వృద్ధులకు మిఠాయిలు, పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "దేశ సమైక్యత, రాజ్యాంగ పరిరక్షణ, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న యువ నాయకుడు రాహుల్ గాంధీ" అని కొనియాడారు. భారత్ జోడో యాత్ర ద్వారా కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను తెలుసుకున్న నాయకుడని గుర్తుచేశారు. రాహుల్ గాంధీ ఎల్లప్పుడూ రైతులు, కార్మికులు, యువత, మహిళల పక్షాన నిలబడి పోరాడుతున్నారని, ఆయన ఆశయాల స్ఫూర్తితోనే ఈరోజు సేవా కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్. మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. బల్లి శ్రీనివాస్. మాజీ కార్పొరేటర్లు. కుతాడి సాయికుమార్. జమాల్పూర్ నవీన్ కుమార్. సీనియర్ నాయకులు. అలిగిరి సుబ్రహ్మణ్యం. బింగి సతీష్ గౌడ్. మారగొని వెంకటేష్ గౌడ్. అబ్బ గోని రాజు గౌడ్. పొలాస కిరణ్ కుమార్. గజ్వేల్ శంకర్. కృష్ణ గౌడ్. విజయ్. మహిళలు. అనంతలక్ష్మి. మందుల రజిత గోపాల్. సరిత. పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



## అధైర్య పడవద్దు అండగా ఉంటా మాజీ ఎమ్మెల్యే

**బాధ్యత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ**

కారేపల్లి, మహా: కారేపల్లి మండలంలో వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్య రాములు నాయక్ శుక్రవారం విస్తృతంగా పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. భాగ్యనగర్ తండాకు వార్డు సభ్యులు భూక్య కిషన్ కుమారుడుకి ఇటీవల కారు ప్రమాదంలో గాయాలవ్వడంతో బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆల్యాతండాలో సీనియర్ నాయకులు దారవత్ రాంజీ తండ్రి హరిసింగ్ గురువారం మరణించడంతో వారి కుటుంబ సభ్యులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. గుట్టకిందగుంపు లో అనారోగ్యంతో ఉన్న మాజీ ఉపసర్పంచ్ గౌస్ పాషా ఉషా తండ్రి షేక్ సైదాను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. బాధితులకు నిత్యం అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మండల నాయకులు అజ్మీర వీరన్న, భూక్య రాంకిషోర్, వాంకుడోత్ నరేష్, ఏన్కూరు మండల మాజీ అధ్యక్షుడు బాణోత్ సురేష్, నాయకులు గుగులోత్ హారు, బాణోత్ కోటి, వాంకుడోత్ కరణ్ సింగ్, వాంకుడొత్ సతీష్, గుగులోత్ సురేష్, జాల సాంబ, 8వ వార్డు సభ్యులు గుగులోత్ నాగేశ్వరరావు, దస్తగిరి, మన్సూర్, ఖలీల్, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..

- మణుగూరులో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**మణుగూరు, మహా** : ఏఐసీసీ అధ్యక్షులు, లోకసభ కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మణుగూరులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ప్రజల హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ విలువల కాపాడటం, సామాజిక న్యాయం సాధన, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, రైతుల సంక్షేమం కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్నారని కొనియాడారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ దేశవ్యాప్తంగా ప్రజల గొంతుకగా ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, రాహుల్ గాంధీ ఆశయాలను గ్రామ గ్రామాన తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీరినాకి నవీన్, బోనగిరి శివ సైదులు, పొలామూరి రాజు, కూరపాటి సౌజన్య, రహీమ్ పాషా, కలబోయిన మాధవరావు, జగిడి ప్రసాద్, గాండ్ల సురేష్, మానస, కృష్ణవేణి, కూచుపూడి బాబు, కుర్రం రవి, తుపూడి శ్రీను, సిరపు గణేష్ రెడ్డి, ఎస్‌కే అబ్దుల్లా, గుండగని నాగేశ్వరరావు, చప్పిడి సుబ్రమణ్యం, తమ్మిశెట్టి సాంబ, బత్తుల శ్రీను, సలీమ్, మాధురి స్వరూప, శ్యామల, మంగ, అనిత, నాగమణి, నర్సింహారావు, బిక్షం, రవి, అప్పారావు, బూర్గుల నర్సయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండలంలో రాహుల్ గాంధీ జన్మదిన సంబరాలు.

పాలకుర్తి,19 జూన్ పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం పాలకుర్తి మండలంలోని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు పురస్కరించుకుని, పాలకుర్తి మండలంలోని కన్నాల, జీడీనగర్ గ్రామాల్లో డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా స్థానిక ఉపాధి హామీ కూలీలు, మహిళలతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజల సంక్షేమం కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు చిరస్మరణీయమని నాయకులు కొనియాడారు.అనంతరం,ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సుమారు 250 మంది కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు, కూల్‌డ్రింక్స్‌ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జ్యోతి శంకర్ నాయక్, తలారి శంకర్, అరుకల సతీష్, బూతగడ్డల రమేష్, కళవేన శ్రీనివాస్, గంగమ్మ, చిన్న మల్లయ్య, సూర రాజ్‌కుమార్, సంపంగి లక్ష్మణ్, లక్ష్మణ్ రావు, కాల్వ తిరుపతి, రాజేష్ నాయక్, అంజి నాయక్, నాగేష్ నాయక్, దాసరి సాగర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రోడ్డు రోలర్ కింద 1650 బుల్లెట్ సైలెన్సర్లు!

- శబ్ద కాలుష్యంపై ఖమ్మం పోలీసుల ఉక్కుపాదం.
- తల్లిదండ్రులు పిల్లలకు కౌన్సెలింగ్ ఇవ్వాలి.
- ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ.

**ఖమ్మం, మహా** : ఖమ్మం నగరంలో శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న ద్విచక్ర వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపించారు. నిబంధనలకు విరుద్ధంగా బైక్‌లకు మార్పులు చేసి విపరీతమైన శబ్దం సృష్టించే బుల్లెట్ సైలెన్సర్లను పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో రోడ్డుపై పరిచి, రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్ వివరాలను ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పత్రికాముఖంగా వెల్లడించారు. నగరవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అధికంగా శబ్దం చేస్తున్న 1650 బైకులను గుర్తించి వాటి సైలెన్సర్లను తొలగించినట్లు ఆయన స్పష్టం చేశారు.

**శైలి పేరిట పైశాచిక ఆనందం..**

బైక్‌ల విషయంలో కేవలం స్టైల్ కోసం కొందరు యువకులు, ఆకతాయిలు తమ వాహనాలకు శబ్దం ఎక్కువగా వచ్చే సైలెన్సర్లను అమర్చుకుంటున్నారని పోలీసులు తెలిపారు. మరికొందరు ఆ సైలెన్సర్లకు రంధ్రాలు చేసి మరీ 'ఢాం.. ఢాం..' అంటూ పెద్దగా సౌండ్ చేసుకుంటూ పోతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి వికృత చేష్టల వల్ల ప్రశాంతంగా రోడ్డుపై వెళ్లే సామాన్యులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ముఖ్యంగా వయసు పైబడిన వారు, గుండె జబ్బులు ఉన్నవారైతే ఈ ఆకస్మిక శబ్దాలకు ప్రాణాపాయ స్థితికి చేరుకునే ప్రమాదం ఉందని స్థానికుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతోనే పోలీసులు ఈ కఠిన చర్యలకు ఉపక్రమించారు.

**హారన్లపైనా దృష్టి సారిస్తాం..**

యువత ఎక్కువగా తమ బుల్లెట్ వాహనాలకు అధిక మోతాదులో శబ్దం వచ్చే సైలెన్సర్లను వాడుతున్నారని, ఇకపై నగరంలో అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు నిరంతరం దృష్టి సారించి, వారికి సరైన కౌన్సెలింగ్ ఇవ్వాలని సూచించారు. శబ్ద కాలుష్యంపై ఈ డ్రైవ్ ఇక్కడితో ఆగిపోదని, ముమ్ముందు వాహనాలకు అధిక శబ్దం చేసే హారన్లను (హారన్స్) అమర్చే వారిపైనా ప్రత్యేక దృష్టి సారిస్తామని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు.



## ఇన్స్ ట్రక్టర్, అయా పోస్టుల కు ఇంటర్వ్యూలు

**కారేపల్లి, మహా:** ప్రీ ప్రైమరీ ఇన్స్ ట్రక్టర్, ఆయాల పోస్టుల కు శుక్రవారం అధికారులు ఇంటర్వ్యూలో నిర్వహించారు. ఎంఈఓ కార్యాలయంలో జరిగిన ఇంటర్వ్యూలలో మండల పరిధిలోనే విశ్వనాథపల్లి, పేరుపల్లి, టేకులగూడెం పాఠశాలలలో ఖాళీగా ఉన్న 6 పోస్టులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ పోస్టులకు మండల వ్యాప్తంగా 70 మందికి పైగా నిరుద్యోగ యువతీ ,యువకులు ఉన్నత చదువులు చదివిన వారంతా దరఖాస్తులు చేసుకున్నారు. వీరందరికీ తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్, ఎంఈఓ దుగ్గిరాల జయరాజ్ ఇంటర్వ్యూలు నిర్వహించారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**ప్రభుత్వ విప్ వేముల వీరేశం**



**యాదాద్రి భువనగిరి జూన్19 మహా న్యూస్**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం ఈ సందర్భంగా రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేశారు అలాగే వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటారు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు

# తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు

గొంగిడి మహేందర్ రెడ్డి, కల్లూరు రామచంద్రారెడ్డి లకు కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక

యాదాద్రి భువనగిరి జూన్ 19 మహా : బి ఆర్ ఎస్ నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డి, కల్లూరి రామచంద్ర రెడ్డిలు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పై తప్పుడు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోమని గ్రామాల్లో తిరగనివ్వమని యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి,ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంధమల్ల అశోక్, ఆలేరు పట్టణ అధ్యక్షులు కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బీజన భాస్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆంజనేయులులు హెచ్చరించారు శుక్రవారం నాడు ఆలేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం అభివృద్ధిని చూసి ఓర్వలేక పిచ్చి లేసి ఒక బీసీ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై మట్టి, ఇసుక, కంకర మాఫియా నడిపిస్తుండని తప్పుడు ఆరోపణలు చేయడం వారు తీవ్రంగా ఖండించారు... మట్టి ఇసుక కంకర మఫియాలో వెనుక బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారని తాము నిరూపిస్తామని గొంగిడి మహేందర్ రెడ్డి కల్లూరు రామచంద్రారెడ్డి చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.. ఆలేరు అభివృద్ధికి సీనియర్లుగా వారి సలహాలు తీసుకుంటాం తప్ప అడ్డగోలు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని గ్రామాల్లో తిరగనివ్వమని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.

**నాకు ఇసుక ట్రాక్టర్లు లేవు :** గంధమల్ల అశోక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గందమల్ల అశోక్ మాట్లాడుతూ నాకు ఎలాంటి ఇసుక ట్రాక్టర్లు లేవని నేను ఇసుక మాఫియాను నడిపించడం లేదని చర్చకు సిద్ధమైతే బిఆర్ఎస్ నాయకుల ఇసుక ట్రాక్టర్లు అన్ని వివరాలు వెల్లడిస్తామని రాత్రింబగళ్లు ఇసుక కొట్టి పోలీసులను బెదిరించేది బిఆర్ఎస్ నాయకులు అని అశోక్ ఆరోపించారు తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని టిఆర్ఎస్ నాయకులు ఆరోపించినట్లు తాను తాగి పోలీస్ స్టేషన్ కు వెళ్లలేదని ఓసి తాగి హోటల్ లో పండుకున్న చరిత్ర బిఆర్ఎస్ నాయకులదేనని అన్నారు నేను నోరు విప్పితే కల్లూరు రామచంద్రారెడ్డి గొంగిడి మహేందర్ రెడ్డిల చరిత్ర మొత్తం ప్రజలకు చెప్పాల్సి వస్తుందని అన్నారు నేను బెదిరించానా? లేక పోలీసులు బెదిరించారా? అన్ని ఆధారాలతో పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.. ఎస్సీ నైన తనపై అనైతిక వ్యాఖ్యలు చేసిన గొంగిడి మహేందర్ రెడ్డి, కల్లూరు రామచంద్రారెడ్డి లపై లీగల్ చర్యలు తీసుకుంటానని ఆయన వివరించారు.. అక్రమంగా ఇసుకను తరలించే డాక్టర్లను పట్టిస్తే నేనే 2000 రూపాయలు నజరాన ఇస్తానని ఈ సందర్భంగా అశోక్ ప్రకటించారు. విలేకరుల సమావేశంలో ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, కౌన్సిలర్లు జూకంటి సంపత్, పసరం ఆంజనేయులు, కోఆప్షన్ సభ్యులు చింతకింది మురళి, శమంత రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మార్క్, దూసరి మురళి తదితరులు ఉన్నారు.

# కక్కిరేణి సమస్యలు పరిష్కరించాలి: సీపీఎం



**యాదాద్రి భువనగిరి, మహా న్యూస్:** రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో విద్య, వైద్యం, స్థానిక సమస్యలపై శుక్రవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు.ఎన్నారం రూట్ లో నిర్మించిన నూతన బ్రిడ్జి గత తొమ్మిదేళ్లుగా ప్రారంభానికి నోచుకోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. పల్లె దవాఖానలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడంతో పాటు ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్యానెల్ బోర్డులు పనిచేయకపోవడం, కంప్యూటర్లు నిరుపయోగంగా ఉండటం, బెంచీలు దెబ్బతినడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పీఈటీ, వాచ్ మన్, అటెండర్, రికార్డు అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ సమస్యల పరిష్కారం కోసం ప్రజలతో కలిసి పోరాటాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు, గ్రామ శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- **ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య**

**మహా వరంగల్ బ్యూరో;**కాంగ్రెస్ అధినేత, లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 56 వ జన్మదినాన్ని పురస్కరించుకుని , 19 జూన్ తేదీ శుక్రవారం పోచమ్మ మైదాన్ జంక్షన్ నందు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య , వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్, టీపీసీసీ డెలిగేట్ సభ్యులు నల్గొండ రమేష్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా భారీ కేక్ ను బస్వరాజు సారయ్య, ముఖ్య నాయకులు, కార్యకర్తల తో కలిసి కేక్ కట్ చేసి తమ నేతకు ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు, స్థానికులకు వివిధ రకాల పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బస్వరాజు శిరీష శ్రీమాన్, సోషల్ మీడియా వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి, మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల కార్యవర్గ సభ్యుల తో పాటు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ కార్యకర్తలు, సేవాదళ్ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనుల పరిశీలన

- **వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**మహా వరంగల్ బ్యూరో;** జిల్లాలో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్య శారద శుక్రవారం పరిశీలించారు. ఆసుపత్రి భవన నిర్మాణం,మౌలిక వసతులు, విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం తదితర పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రి పూర్తయితే జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలో సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

# అందరికీ శుద్ధ జలం.. అదే ప్రభుత్వ లక్ష్యం

**ఆర్వో ప్లాంట్ ప్రారంభం లో కలెక్టర్ స్పష్టం**



**ఆదిలాబాద్ మహా :** ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. శుక్రవారం బజారత్నూర్ మండలం గులాబ్ తండాలో 'బాల వికాస ఫౌండేషన్' ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను ఆయన రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం ప్లాంట్ పనితీరును, నీటి శుద్ధి ప్రక్రియను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, స్థానిక ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు..ప్రజలు కలుషిత నీరు త్రాగడం ద్వారా అనారోగ్యం బారిన పడుతున్నారని అన్నారు. ఆర్వో ప్లాంట్ ద్వారా లభించే శుద్ధి చేసిన నీటిని వినియోగించుకోవడం వల్ల డయేరియా, టైఫాయిడ్ వంటి నీటి ద్వారా సంక్రమించే వ్యాధులను పూర్తిగా అరికట్టవచ్చని, తద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగవుతుందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ప్లాంట్ల ఏర్పాటు ఎంత ముఖ్యమో, వాటి నిరంతర నిర్వహణ అంతే ముఖ్యమని అధికారులకు సూచించారు. ప్లాంట్ లో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా నిరంతరాయంగా ప్రజలకు నీరు అందేలా స్థానిక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రజలందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాల్లో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం, విద్యార్థుల భద్రతకు, పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఇందులో భాగంగానే బజారత్నూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన కాంపౌండ్ గోడను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బాల వికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరిరెడ్డి సింగారెడ్డి, శ్రీలక్ష్మి రెడ్డి, ఎంపీడీఓ మహేందర్ రెడ్డి, సర్పంచ్ రాథోడ్ లక్ష్మి భాయి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలి

- **-మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**




**మంచిర్యాల, మహా:** ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ తో కలిసి విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాసంస్థల అభివృద్ధి దిశగా అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదులు ఇతర సౌకర్యాలు కల్పించడంతో పాటు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో విద్యా సంవత్సరం ప్రారంభమైనందున జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను అందిస్తున్నామని వివరించారు. జిల్లాలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాలలో అదనపు తరగతి గదులు, భోజనశాలల నిర్మాణ పనులను చేపట్టి విద్యార్థులకు సకల సౌకర్యాలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. విద్యాలయాలలో అధిక మొత్తంలో అడ్మిషన్లు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. 200 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులు జరిపించామని అన్నారు ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచుటకు ప్రయత్నాలు వేగవంతం చేశామని వెల్లడించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. నాణ్యమైన విద్య అందించడంలో మంచిర్యాల జిల్లా 3వ స్థానంలో ఉందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉన్నత విద్య అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా విద్యార్థులు కార్యచరణ చేపట్టాలని చెప్పారు. ప్రభుత్వం విద్యారంగంతో పాటు వైద్య రంగ అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలో సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక, ఉప ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, మాతా శిశు ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా చూడాలి

- **యూరియా పంపిణీ పై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి**
- **వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




మహా వరంగల్ బ్యూరో;వానాకాలం సాగు సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా చూడటంతో పాటు, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా లాభసాటి పంటల సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ, సహకార శాఖ, రెవెన్యూ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, మార్క్ ఫెడ్ అధికారులు, ఎరువుల డీలర్లు, క్షేత్రస్థాయి అధికారులతో వానాకాలం సాగు ముందస్తు ఏర్పాట్లు, ఎరువుల పంపిణీ,పంట మార్పిడి విధానాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సీజన్లో ఎల్నినో ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున వర్షాభావ పరిస్థితులను తట్టుకునే కందులు, జొన్నలు తదితర ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. రైతులకు పంట మార్పిడి ప్రయోజనాలపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో రైతుల అవసరాలకు అనుగుణంగా అదనపు యూరియా పంపిణీ కేంద్రాలను గుర్తించి ప్రతిపాదనలు సమర్పించాలని మండల వ్యవసాయ అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు, తహసీల్దార్లకు సూచించారు. రైతులు ఎరువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామాలకు సమీపంలోనే పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఫర్టిలైజర్ డీలర్ కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, రద్దీని నియంత్రించేందుకు అవసరమైన చోట వాలంటీర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి రైతుకు సకాలంలో యూరియా అందేలా వ్యవసాయ, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో డీలర్లతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, వారు ఎదుర్కొంటున్న రవాణా, సాంకేతిక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మార్క్ ఫెడ్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఎరువుల బ్లాక్ మార్కెటింగ్, కృత్రిమ కొరతను అరికట్టేందుకు అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, మండలాల స్పెషల్ ఆఫీసర్స్ మండలాల తాసిల్దార్, ఎరువుల డీలర్లు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.



# సిబ్బంది సమస్యల పరిష్కారానికి సీపీ గ్రీవెన్స్

**మహా వరంగల్ క్రైం;**పోలీస్ అధికారులు, సిబ్బంది శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. వరంగల్ రేంజ్ కార్యాలయంలో 3, 4 జోన్ల సిబ్బంది కోసం ఈ కార్యక్రమం చేపట్టారు. పదోన్నతులు, బదిలీలు, క్రమశిక్షణ చర్యలకు సంబంధించి సిబ్బంది నుంచి వచ్చిన 13 దరఖాస్తులను సీపీ స్వయంగా పరిశీలించారు. ఈ సమస్యలను చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు

# సాదా బైనమా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

- **--మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు**

**మంచిర్యాల, మహా** :సాదా బైనమా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు అన్నారు. శుక్రవారం కోటపల్లి, చెన్నూర్ మండలాల తహసిల్దార్ కార్యాలయాలను బి సెక్షన్ సూపరింటెండెంట్ తో కలిసి సందర్శించి సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం,భూభారతి పెండింగ్ దరఖాస్తులు, భూ సేకరణ సంబంధిత అంశాలపై కార్యాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి భూభారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, విరాసత్ ఇతర సేవలను ద్వారా నిబంధనల ప్రకారం భూ సంబంధిత సర్వీసులను వేగవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కరణ వేగవంతం చేయాలని ఆయన సూచించారు. భూ సేకరణ ప్రక్రియలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం విషయంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, కార్యాలయానికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, సర్టిఫికెట్లను నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓటర్ జాబితా ప్రత్యక్ష సమగ్ర సవరణ కార్యక్రమం హెల్ప్ డెస్క్ ని సందర్శించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 25 నాటి నుంచి నిర్వహించనున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**యాదాద్రి భువనగిరి జూన్ 19 మహా న్యూస్** :యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని సూరారం గ్రామంలో భమిటిక శాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అలాగే తుర్కపల్లి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ చెరుకు సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యుల సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# మాసాయిపేటలో ఫ్రైడే ఫ్రైడే

**యాదాద్రి భువనగిరి జూన్ 19 మహా** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మసాయిపేట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఫ్రైడేడ్రై డే కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గ్రామంలో పారిశుధ్య పరిస్థితులను పరిశీలించి, వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో దోమల నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఇళ్ల పరిసరాల్లో నిల్వ నీరు లేకుండా చూడాలని, పాత సామగ్రి, ఇతర ఉపయోగించని వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల లోని కిచెన్ షెడ్, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను నివారించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సక్రమంగా తొలగింపు, డ్రైనేజీల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్, ఎంపీడీవో,గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, పాల్గొన్నారు



# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

మందమర్రి, మహా : శుక్రవారం మందమర్రి సింగరేణి మనోవికాస పాఠశాలలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ మందమర్రి పట్టణ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి,మంచిర్యాల జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పైడిమల్ల నర్సింగ్,జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణ్, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, విద్యార్థుల సమక్షంలో రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశంలో ఎన్నడు లేని విధంగా బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీకి పాల్పడిందని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని లోక్ సభలో నిరంతరం రాహుల్ గాంధీ ప్రజల పక్షాన నిలబడుతున్నారని వెల్లడించారు. భారతదేశ చరిత్రలో ప్రజల కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన కుటుంబం రాహుల్ గాంధీ దని కొనియాడారు. రానున్న కాలంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయాలన్న కాంగ్రెస్ సంకల్పాన్ని నెరవేర్చాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం మనోవికాస పాఠశాల విద్యార్థులకు పండ్లు, పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ సీనియర్ నాయకులు, నాయకులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,కార్యదర్శులు,పట్టణ మహిళా నాయకురాళ్ళు, యూత్ కాంగ్రెస్ నాయకులు 24 వ వార్డుల నాయకులు,సోషల్ మీడియా వారియర్స్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రిలయన్స్ జియో ఐపీఓ.. ముకేశ్ అంబానీ కీలక ప్రకటన!




భారత టెలికాం, డిజిటల్ రంగాల్లో విప్లవాత్మక మార్పులకు నాంది పలికిన జియో ఇప్పుడు మరో కీలక ఘట్టానికి సిద్ధమవుతోంది. చాన్నాళ్లుగా వస్తున్న ఊహాగానాలు, పెట్టుబడిదారుల అంచనాలకు తెరదించుతూ రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముకేశ్ అంబానీ కీలక ప్రకటన చేశారు.రిలయన్స్ ఇండస్ట్రీస్ 49వ వార్షిక సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ.. జియో ప్లాట్‌ఫామ్స్ బోర్డు, డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (DRHP)ను ఆమోదించిందని, దానిని సెబీకి సమర్పించనున్నట్లు ముకేశ్ అంబానీ వెల్లడించారు.ఈ ప్రకటనతో భారత పెట్టుబడి మార్కెట్‌లో ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న జియో ఐపీఓకు అధికారికంగా శ్రీకారం చుట్టినట్టైంది. దేశంలోనే అతిపెద్ద ఐపీఓగా ఇది నిలిచే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. జియో ఐపీఓ అనేది కేవలం ఒక వ్యాపార నిర్ణయం మాత్రమే కాదని, ఇది తనకు, రిలయన్స్ కుటుంబానికి, లక్షలాది వాటాదారులకు ఎంతో భావోద్వేగమైన క్షణమని ముకేశ్ అంబానీ అన్నారు. ఈ సందర్భంగా ముకేశ్ అంబానీ తన తండ్రి ధీరూబాయ్ అంబానీ వారసత్వాన్ని గుర్తు చేసుకున్నారు. తన తండ్రి కలలుగన్న ''అందరి అభివృద్ధి'' అనే లక్ష్యాన్ని తాను ముందుకు తీసుకువచ్చానని, ఇప్పుడు అదే బాధ్యతను తదుపరి తరం స్వీకరిస్తోందని చెప్పారు. తన పిల్లలు ఆకాష్, ఇషా, అనంత్ అంబానీలు జియో ఐపీఓ ప్రక్రియకు నాయకత్వం వహిస్తున్నారని వెల్లడించారు. భవిష్యత్తులో విలువ సృష్టించే కొత్త అవకాశాలను కూడా వారే ముందుండి నడిపిస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పదేళ్ల క్రితం జియో ప్రారంభమైనప్పుడు భారతదేశంలో డిజిటల్ అసమానతలను తొలగించడమే తమ లక్ష్యమని అంబానీ గుర్తుచేశారు. ఆ సమయంలో కాల్ ఛార్జీలు అధికంగా ఉండేవని, డేటా ఖరీదైనదిగా ఉండేదని, ఇంటర్నెట్ వేగం కూడా తక్కువగా ఉండేదని చెప్పారు. జియో వచ్చాక వాయిస్ కాల్స్, తక్కువ ధరలకు అధిక వేగం కలిగిన డేటా అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఫలితంగా కోట్లాది భారతీయులకు డిజిటల్ జీవనశైలి చేరువైందని పేర్కొన్నారు.

ప్రస్తుతం జియో దేశంలోనే అతిపెద్ద డిజిటల్ ప్లాట్‌ఫామ్‌గా ఎదిగింది. 52.4 కోట్లకు పైగా వినియోగదారులను కలిగి ఉన్న ఈ సంస్థ, భారత టెలికాం రంగంలో అగ్రస్థానంలో ఉంది. జియో 5జీ సేవలకు 26.8 కోట్ల మంది వినియోగదారులు ఉండగా, జియో ఎయిర్‌ఫైబర్ ద్వారా 1.3 కోట్ల ఇళ్లకు కనెక్టివిటీ అందుతోంది. ఈ గణాంకాలే జియో ఎంత వేగంగా విస్తరించిందో తెలియజేస్తున్నాయి. జియో లిస్టింగ్ కేవలం ఒక వ్యాపార ప్రక్రియ మాత్రమే కాదని, భారతదేశం ప్రపంచ స్థాయి టెక్నాలజీ కంపెనీలను నిర్మించగలదని ప్రపంచానికి చూపించే అవకాశం అని ముకేశ్ అంబానీ అన్నారు. ప్రపంచ స్థాయి సామర్థ్యం, సాంకేతిక నైపుణ్యం, విలువ కలిగిన సంస్థలను భారత్ సృష్టించగలదని జియో నిరూపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

మార్కెట్ అంచనాల ప్రకారం, జియో ఐపీఓ ద్వారా సుమారు 4 బిలియన్ డాలర్ల నిధులు సమీకరించే అవకాశం ఉంది. గతంలో ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ జెఫరీస్ జియో విలువను సుమారు 180 బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. ఈ అంచనాలు నిజమైతే, జియో ఐపీఓ భారత చరిత్రలోనే అతిపెద్ద పబ్లిక్ ఇష్యూగా నిలిచే అవకాశముంది.ఇప్పటివరకు భారతదేశంలో అతిపెద్ద ఐపీఓగా హ్యూందాయ్ మోటార్ ఇండియా నిలిచింది. 2024 అక్టోబర్‌లో ఆ సంస్థ సుమారు రూ.27,870 కోట్లను సమీకరించింది. అయితే జియో ఐపీఓ ఆ రికార్డును అధిగమించే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు.

## బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేశాడంతే.. రూ.5 కోట్లు జాక్‌పాట్!



సాధారణంగా అందరికీ బ్యాంకు అకౌంట్లు ఉంటాయి. ఒకటో తారీఖున అలా జీతం పడగానే మొత్తం ఖర్చయిపోతుంది.. నెలాఖరుకు వచ్చేసరికి ఖాతా ఖాళీ అవుతుంది. ఇదీ సగటు జీవుడి బ్యాంక్ ఖాతా చిత్రం. నెల చివర్లో తమ ఆర్థిక దుస్థితిని తెలియజేసేందుకు కొందరు ఖాళీ అయిన తమ బ్యాంక్ అకౌంట్ బ్యాలెన్స్‌ను స్క్రీన్ షాట్లు తీసి సరదాగా స్టేటస్‌లు కూడా పెట్టుకుంటుంటారు. అయితే ఇలా బ్యాంక్ అకౌంట్‌తోనే జాక్‌పాట్ కొట్టడం గురించి ఎప్పుడైనా విన్నారా? అబుదాబిలో నివసిస్తున్న భారత సంతతికి చెందిన 34 ఏళ్ల షాజీర్ వెంగా అనూహ్యంగా రూ.5 కోట్లకు పైగా నగదు బహుమతిని గెలుచుకుని వార్తల్లో నిలిచాడు. యూఏఈకి చెందిన షార్జా ఇస్లామిక్ బ్యాంక్ నిర్వహిస్తున్న 'ఎస్ఐబీ మిలియనీర్' సేవింగ్స్ రివార్డ్స్ ప్రచారంలో ఆయనకు 20 లక్షల దిర్హమ్‌లు (సుమారు రూ.5.15 కోట్లు) గ్రాండ్ ప్రైజ్‌గా లభించింది. షాజీర్ బ్యాంకులో సేవింగ్స్ ఖాతా తెరిచి ఇంకా రెండు నెలలు కూడా పూర్తికాకముందే ఈ భారీ బహుమతి అతని ఖాతాలో పడటం విశేషం. బ్యాంకు వెల్లడించిన వివరాల ప్రకారం.. షాజీర్ ఎస్ఐబీ డిజిటల్ యాప్ ద్వారా సేవింగ్స్ ఖాతా ప్రారంభించాడు. అనంతరం జూన్ 2026 డ్రాలో అతని పేరు గ్రాండ్ ప్రైజ్‌కు ఎంపికైంది. అదే డ్రాలో యూఏఈకి చెందిన మోజా అల్‌షంసీ లగ్జరీ బీఎండబ్ల్యూ ఎక్స్‌ఎం కారును గెలుచుకోగా, మరో 40 మంది నగదు బహుమతులు అందుకున్నారు. దీనిపై స్పందించిన షాజీర్.. "ఎస్ఐబీ మిలియనీర్ ప్రచారం గురించి ముందే తెలుసు. ఏదో ఒకరోజు నేను కూడా విజేతగా నిలుస్తానని ఆశించేవాడిని. కానీ ఇంత త్వరగా అదృష్టం వరిస్తుందని ఊహించలేదు. ఈ 20 లక్షల దిర్హమ్‌లు నా జీవితాన్నే మార్చేస్తాయి. భవిష్యత్తు కోసం పెట్టుబడులు పెట్టడమే కాకుండా, భారత్‌లో ఉన్న నా కుటుంబాన్ని యూఏఈకి తీసుకురావాలనే కలను సాకారం చేస్తాయి" అని పేర్కొన్నాడు. కస్టమర్లలో పొదుపు అలవాటును ప్రోత్సహించేందుకు షార్జా ఇస్లామిక్ బ్యాంక్ 2025లో 'ఎస్ఐబీ మిలియనీర్' ప్రచారాన్ని ప్రారంభించింది. అర్హత కలిగిన సేవింగ్స్ లేదా డిపాజిట్ ఖాతాల్లో ప్రతి 10,000 దిర్హమ్‌ల బ్యాలెన్స్‌కు ఒక డ్రా ఎంట్రీ లభిస్తుంది. ఏడాది పొడవునా కోట్ల రూపాయల విలువైన నగదు బహుమతులు, లగ్జరీ వాహనాలు ఈ పథకం ద్వారా అందజేస్తున్నారు. బ్యాంకు అధికారుల ప్రకారం, రాబోయే డ్రాల్లో కూడా ఒక్కోటి 10 లక్షల దిర్హమ్‌ల విలువైన రెండు ప్రధాన నగదు బహుమతులు ప్రకటించనున్నారు.

## త్వరలో 'ఇంధన అత్యవసర' ఆంక్షల ఎత్తివేత!



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశీయ మార్కెట్ రక్షణ కోసం అమలు చేసిన 'ఇంధన అత్యవసర' ఆంక్షలను అంతర్జాతీయ పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకున్న తర్వాత దశలవారీగా ఉపసంహరించే అవకాశముందని కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారి గురువారం వెల్లడించారు. ఇటీవల అమెరికా-ఇరాన్ మధ్య 111 రోజుల యుద్ధానికి ముగింపు పలికే మధ్యంతర ఒప్పందం కుదిరింది. దీంతో వ్యూహాత్మకంగా కీలకమైన 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్' జలసంధి ద్వారా నౌకాయాన కార్యకలాపాలు మళ్లీ సాధారణ స్థితికి రానుండటం ప్రపంచంలోనే అతిపెద్ద చమురు దిగుమతిదారుల్లో ఒకటైన భారతదేశానికి భారీ ఊరటనిచ్చే అంశం.

### ముందస్తు రక్షణ చర్యలుగా ఆంక్షలు

ఫిబ్రవరి చివరిలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి చమురు, సహజ వాయువు సరఫరాకు తీవ్ర విఘాతం కలిగింది. ముడి చమురు ధరలు, షిప్పింగ్ భీమా ప్రీమియంలు ఒక్కసారిగా దూసుకెళ్లాయి. సంక్షోభం తీవ్రరూపం దాల్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వం పలు అత్యవసర ప్రత్యామ్నాయ చర్యలను అమలు చేసింది. అందులో భాగంగా... ఎల్‌పీజీ సరఫరాలపై నిఘా పెంచింది. సిలిండర్ల అక్రమ రవాణా, నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన నిబంధనలు తెచ్చింది. ఇందులో భాగంగానే పెట్రోకెమికల్స్ ఉత్పత్తికి వాడే గ్యాస్‌ను ఎల్‌పీజీ వైపు మళ్లించాలని రిఫైనరీలను ఆదేశించింది. హోటళ్లు, రెస్టారెంట్ల వంటి వాణిజ్య వినియోగదారులకు ఎల్‌పీజీ సరఫరాను తగ్గించడంతో పాటు, గృహ వినియోగదారుల సిలిండర్ బుకింగ్ వ్యవధిని పెంచి నిల్వలను నియంత్రించింది. గృహ అవసరాలు, రవాణా (సీఎన్‌జీ), ఎరువుల రంగానికి ప్రాధాన్యత ఇస్తూ దేశీయ సహజ వాయువు కేటాయింపుల్లో మార్పులు, చేర్పులు చేసింది. "ఈ ఆంక్షలన్నీ కేవలం ముందస్తు నివారణా చర్యలే. అంతర్జాతీయంగా చమురు మార్కెట్ స్థిరపడి, సరఫరా ముప్పు తొలగిపోగానే ఈ ఆంక్షలను దశలవారీగా ఉపసంహరిస్తాం" అని అధికారి స్పష్టం చేశారు.

### చమురు కంపెనీలకు రోజూ రూ.550 కోట్ల నష్టం

యుద్ధ ప్రభావంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 70-72 నుంచి గరిష్టంగా 119 డాలర్లకు చేరుకున్నాయి. అయితే దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం కొంతకాలం పాటు పెరగకుండా నియంత్రించింది. మార్చి 27న పశ్చిమ బెంగాల్ సహా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూ.10 చొప్పున కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించింది. అనంతరం ఎన్నికలు ముగిసిన తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు సుమారు రూ.7.50 చొప్పున, సీఎన్‌జీ ధరలను కిలోకు రూ.6 మేర పెంచింది. గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్‌పై రెండు విడతల్లో మొత్తం రూ.89 పెంపు అమలు చేసింది. ఈ ధరల పెంపు ఉన్నప్పటికీ, అంతర్జాతీయ ధరలతో పోలిస్తే దేశీయ రిటైల్ ఇంధన ధరలు ఇంకా తక్కువగానే ఉండటంతో ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ సంస్థలు ఇప్పటికీ రోజుకు సుమారు రూ.550 కోట్ల నష్టాన్ని భరిస్తున్నాయని అధికారి వెల్లడించారు. గత రెండు రోజులుగా అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు మూడు నెలల కనిష్టానికి పతనమయ్యాయి. గురువారం బ్యారెల్ ధర సుమారు 78 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



## డీల్ వేళ పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు



ఇరాన్-అమెరికా మధ్య అవగాహన ఒప్పందాలపై సంతకాలు జరిగిన మరుసటిరోజే పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు చెలరేగాయి. దక్షిణ లెబనాన్‌లోని నబాతియే ప్రాంతంపై ఇజ్రాయెల్ దళాలు భీకర దాడులు జరిపాయి. ఈ దాడుల్లో 16 మంది మరణించగా, పలువురు గాయపడ్డారు.

లెబనాన్ జాతీయ వార్తా సంస్థ (NNA) తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక కాలమానం ప్రకారం అర్ధరాత్రి తరువాత ఈ దాడులు జరిగాయి. నబాతియే నగరంతో పాటు కృర్ జౌజ్, కృర్ రేమాన్, జెబ్షెన్ పట్టణాలపై బాంబుల వర్షం కురిసింది. ఇటు కృర్ టిబ్నిట్, రేహాన్ హైట్స్ ప్రాంతాలపై వరుసగా వైమానిక దాడులు జరిగాయని తెలుస్తోంది. నబాతియే, హరూఫ్ ప్రాంతాల్లో కనీసం ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. అల్‌షర్కియా, డువైర్ మధ్య ఉన్న ఓ ఇంటిపై జరిగిన దాడిలో నలుగురు మరణించారు. కృర్ సిర్ పట్టణంలో జరిగిన మరో దాడిలో ముగ్గురు మృతి చెందినట్లు ఎన్ఎన్ఏ వెల్లడించింది. అదే సమయంలో డువైర్ మునిసిపాలిటీ భవనం సమీపంలో మోటార్‌సైకిల్‌ను లక్ష్యంగా చేసుకుని జరిగిన డ్రోన్ దాడిలో ఒకరు మరణించగా, మరొకరు గాయపడ్డారు. ఈ దాడులతో దక్షిణ లెబనాన్‌లో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. డీల్ కొలిక్కి రావడంలో ఆలస్యానికి లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యం కూడా ఓ కారణమే!. కాల్పుల విరమణ అమల్లో ఉండగానే.. హెజ్‌బొల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటూ దాడులు చేసింది. ఈ దాడుల్లో దాదాపు 5 వేల మంది మరణించగా.. సాధారణ పౌరులే ఉన్నారనని చెబుతూ ఇజ్రాయెల్‌పై లెబనాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది.



ఇటు లెబనాన్‌పై దాడులు ఆపకపోతే ఒప్పందానికి ముందుకు రామని.. అవసరమైతే భీకర యుద్ధం చేస్తామని ఇరాన్ హెచ్చరిస్తూ వచ్చింది. దీంతో ఈ విషయంలో మిత్రదేశాలైన అమెరికాఇజ్రాయెల్ మధ్య మాటల యుద్ధం సైతం నడిచింది. ఒకానొక టైంలో దాడులు ఆపాలంటూ నెతన్యాహును ఉద్దేశించి ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు సైతం చేసినట్లు కథనాలు వెలువడ్డాయి. అయితే.. అవేవీ పట్టించుకోకుండా నెతన్యాహు ఇంతకాలం లెబనాన్‌పై పరిమిత దాడులు జరిపిస్తూ వచ్చారు. ఇజ్రాయెల్‌లో రాజకీయ ఒత్తిళ్లే అందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. హర్మూజ్ వేదికగా ఇంతకాలం కొనసాగిన ఇరాన్-అమెరికా ఉద్రిక్తతలకు డీల్ తర్వాత చెక్ పడింది. అయితే.. ఈ డీల్‌పై ఇజ్రాయెల్‌లో నెతన్యాహు పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలోనే తాజా దాడులు జరిగినట్లు స్పష్టమవుతోంది. ఈ దాడులపై ఇటు ఇరాన్, అటు అమెరికాలు ఎలా స్పందిస్తాయో చూడాలి.

## ఇరాన్-అమెరికా శాంతి చర్చలకు బ్రేక్!

**పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు శాశ్వత తెర పడే ప్రయత్నాలకు విఘాతం కలిగింది. అమెరికా-ఇరాన్ మధ్య జరగాల్సిన శాంతి ఒప్పందం తాలుకా కీలక సమావేశం వాయిదా పడింది. శుక్రవారం స్విట్జర్లాండ్‌లోని బర్గెన్‌స్టాక్ పర్వత రిసార్ట్‌లో జరగాల్సిన ఈ భేటీ చివరి నిమిషంలో రద్దైనట్లు కథనాలు వెలువడుతున్నాయి. దీంతో.. తాత్కాలిక కాల్పుల విరమణ (ట్రూస్) భవిష్యత్తుపై భారీ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.**



శాంతి ఒప్పందానికి అవసరమైన పరస్పర అవగాహన ఒప్పందంపై అమెరికా, ఇరాన్ అధ్యక్షులు సంతకాలు కూడా చేశారు. అయితే ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం స్విట్జర్లాండ్‌లో ఇవాళ భేటీ జరగాల్సి ఉంది. దీనికి ఇరాన్‌అమెరికా విదేశాంగ అధికారులతో పాటు పశ్చిమాసియా ప్రతినిధులు ఈ భేటీకి హాజరవుతారని అంతా భావించారు. అయితే.. ఇంతలోనే ట్విస్ట్ చోటుచేసుకుంది. ఏర్పాట్లలో సమస్యలు తలెత్తడంతో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ స్విట్జర్లాండ్ పర్యటన రద్దు చేసుకున్నారు. మరోవైపు లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేస్తుండడంతోనే చర్చలు ఆగాయని ఇరాన్ ప్రకటించింది. దీంతో మరోసారి చర్చలకు బ్రేక్ పడింది. ఇప్పటికే ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన తాత్కాలిక 60 రోజుల ఒప్పందాన్ని కుదిరింది. ఈ కాలంలోనే శాంతి చర్చలు పూర్తికావాల్సి ఉంటుంది. అయితే ఒప్పందం అమలు చేసే దశలో కీలకమైన ఈ భేటీ రద్దు కావడం అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది. వైట్ హౌస్ ప్రకారం.. చర్చలను నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, సమన్వయం, ప్రయాణాలు, షెడ్యూల్ వంటి విషయాలు (లాజిస్టిక్స్) అనూహ్యంగా మారడంతోనే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. అలాగే అమెరికా అధికారులు మాత్రం ఈ ఒప్పందం ఇంకా పూర్తిగా రద్దు కాలేదని, భవిష్యత్తులో చర్చలు కొనసాగవచ్చని సంకేతాలు ఇచ్చారు.

ఇదే సమయంలో ఇరాన్ మాత్రం అమెరికా ముందుగా ఒప్పందాన్ని అమలు చేయాలన్న స్పష్టమైన సంకేతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చర్చలకు షరతులు విధిస్తోంది. ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ కూడా అమెరికా అధిక డిమాండ్లు చేస్తే ఒప్పుకోబోమని హెచ్చరించారు.ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం ఫిబ్రవరి 28న ప్రారంభమైన తర్వాత ఇప్పటివరకు వేలాది మంది మరణించగా, ఎనర్జీ ధరలు పెరిగి ప్రపంచ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపింది. తాజా ఒప్పందం కింద ఇరాన్‌కు ఆర్థిక ఆంక్షల సడలింపు, ఆస్తుల విడుదల వంటి అంశాలు ఉన్నప్పటికీ, ఇజ్రాయెల్ ఈ చర్చల్లో భాగం కాకపోవడం వివాదంగా మారింది.

అదే సమయంలో లెబనాన్‌లో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. హెజ్‌బొల్లా లక్ష్యాలపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో కనీసం 16 మంది మరణించగా, పలు ప్రాంతాల్లో భీకర బాంబు దాడులు కొనసాగుతున్నాయి. అమెరికా-ఇజ్రాయెల్ మధ్య కూడా ఈ యుద్ధ విధానంపై అభిప్రాయ భేదాలు బయటపడుతున్నాయి. కొన్నిగంటల ముందు ఇజ్రాయెల్‌ను ఉద్దేశించి జేడీ వాన్స్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రారంభించిన ఈ యుద్ధ లక్ష్యాలు.. ఇరాన్ అణు సామర్థ్యాన్ని పూర్తిగా నిలిపివేయడం, ప్రాంతీయ దాడులను ఆపడం. అయితే ఈ రెండూ ఇప్పటివరకు పూర్తిగా సాధ్యం కాలేదని విశ్లేషకులు చెబుతున్నారు. అయినప్పటికీ కొత్త ఒప్పందంలో ఆర్థిక సడలింపులు, పునర్నిర్మాణ నిధులు వంటి అంశాలు ఉండటం చర్చలకు కొత్త మలుపు ఇచ్చాయి.

చర్చలు ప్రస్తుతానికి రద్దు కావడంతో మిడిల్ ఈస్ట్‌లో శాంతి ఆశలు మరోసారి అనిశ్చితిలో పడిపోయాయి. రాబోయే రోజుల్లో ఇరాన్-అమెరికా మళ్లీ చర్చల టేబుల్‌కి వస్తాయా? అనేది ప్రపంచ రాజకీయాల్లో కీలక ప్రశ్నగా మారింది.

## బాంబు పేల్చిన తులసి గబ్బార్డ్



ప్రపంచాన్ని గడ గడలాడించిన మహమ్మారి కోవిడ్ వైరస్ మూలాలపై అమెరికా జాతీయ నిఘా సంస్థ మాజీ డైరెక్టర్ తులసి గబ్బార్డ్ వెళుత వెళుతూ బాంబు పేల్చారు. చైనాలోని వుహాన్ ల్యాబ్‌కు ఆంథోనీ ఫౌచీ నిధులు ఇచ్చారు ,కోవిడ్ నిజాలను దాచారంటై అమెరికా మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ తులసి గబ్బార్డ్ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా సంచలనం సృష్టిస్తున్నాయి. కరోనా వైరస్ పుట్టుక, వ్యాప్తికి సంబంధించి ఇప్పటికీ సాగుతున్న వివాదంలో సరికొత్త అగ్గి రాజేశారు. అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ మాజీ చీఫ్ మెడికల్ అడ్వైజర్ డాక్టర్ ఆంథోనీ ఫౌచీ చైనాలోని వుహాన్ రీసెర్చ్ ల్యాబ్‌కు నిధులు సమకూర్చారని, ఈ ల్యాబ్ నుంచే కోవిడ్19 మహమ్మారి వ్యాపించిందని అమెరికా అవుట్‌గోయింగ్ డీఎన్ఐ చీఫ్ తులసి గబ్బార్డ్ సంచలన ఆరోపణలు చేశారు. తన పదవీకాలం చివరి రోజున కొన్ని 'ఇంతకుముందెన్నడూ చూడని' రహస్య పత్రాలను విడుదల చేస్తూ ఈ విషయాలను వెల్లడించారు. 2020లో అమెరికాకు కోవిడ్ సోకినప్పుడు బైడెన్ ప్రభుత్వానికి నేతృత్వం వహించిన ఫౌచీ, వుహాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (WIV)లో "బాట్ (గబ్బిలం) కరోనావైరస్‌లపై ప్రమాదకరమైన గెయిన్‌ఆఫ్‌ఫంక్షన్ (gainoffunction) పరిశోధనల" కోసం అమెరికా పన్ను చెల్లింపుదారుల మిలియన్ల డాలర్ల నిధులను అందించారని గబ్బార్డ్ పేర్కొన్నారు. వైరస్ ల్యాబ్ నుండి లీక్ అయిందనే నిజాన్ని కప్పిపుచ్చడానికి ఫౌచీ కెరీర్ లీడర్‌షిప్‌తో కలిసి పనిచేశారని తులసి గబ్బార్డ్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.



# బంగారంలా మెరిసిపోతున్న ఊర్వశీ..

**బాలీవుడ్ క్రేజీ బ్యూటీ ఊర్వశీ రౌతేలా గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం**

### బాలీవుడ్ క్రేజీ బ్యూటీ

ఈ బ్యూటీకి ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. బాలీవుడ్‌లోన కాకుండా టాలీవుడ్‌లో కూడా విపరీతమైన ఫేమ్ ఉంది.

### బాలీవుడ్, టాలీవుడ్

బాలీవుడ్‌లో సినిమాలు మాత్రమే కాకుండా, స్పెషల్ సాంగ్స్ చేస్తూ అలరిస్తుంది. తన అంద చందాలతో ఆకట్టుకుంటుంది.

### సినిమాలు, స్పెషల్ సాంగ్స్

ముఖ్యంగా ఈ అందాల ముద్దుగుమ్మ తెలుగులో ఐటమ్ సాగ్స్ చేస్తూ, తన అదిరిపోయే స్టెప్పులతో అందరినీ ఆకట్టుకుంటుంది.

### ఐటమ్ సాంగ్స్, అదిరిపోయే స్టెప్స్

ఇప్పటికీ ఈ అమ్మడు ఏజెంట్, బ్రో , స్కంద , డాకు మహారాజ్ వంటి చాలా సినిమాల్లో ఐటమ్ సాంగ్స్ చేస్తూ అదరగొట్టింది.

### వరసగా ఫుల్ బీజీగా

ముఖ్యంగా డాకు మహారాజ్ మూవీలో ఈ చిన్నది కీలక పాత్రలో నటించి మెప్పించింది. తన నటన, గ్లామర్‌తో అదరగొట్టింది.

### డాకు మహారాజ్

ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది ఎప్పటికప్పుడు తన బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేస్తుంటుంది.

### సోషల్ మీడియా

ఈ క్రమంలోనే తాజాగా ఈ ముద్దుగుమ్మ తన ఇన్ స్టాలో క్యూట్ పిక్స్ షేర్ చేసింది. అవి సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.



# స్పీడ్ పెంచిన టాలీవుడ్ చందమామ..

టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్. తెలుగులో ఒకప్పుడు తోపు హీరోయిన్ గా రాణించింది కాజల్ అగర్వాల్. తెలుగులోనే కాదు తమిళ్ ల్లోనూ సినిమాలు చేసింది ఈ అమ్మడు. ఇక పెళ్లి తర్వాత ఈ అమ్మడు సెకండ్ ఇనింగ్స్ మొదలు పెట్టింది . జీ స్టూడియోస్ సమర్పణలో, ఎంఐజీ ప్రొడక్షన్ అండ్ స్టూడియోస్ సహకారంతో తెరకెక్కుతున్న 'ది ఇండియా స్టోరీ' చిత్రానికి సంబంధించిన తొలి అధికారిక పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లతో ఆసక్తిని పెంచిన చిత్రబృందం, తాజాగా విడుదల చేసిన ఈ పోస్టర్‌తో సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచింది. ఈ పోస్టర్‌లో కాజల్ అగర్వాల్ ఓ న్యాయవాదిగా, శ్రేయస్ తల్పడే ఆందోళనలో ఉన్న తండ్రిగా కనిపిస్తున్నారు. అలాగే శ్రేయస్ కుమార్తె పాత్రలో కనిపిస్తున్న చిన్నారి ద్వారా, లక్షలాది కుటుంబాలను ప్రభావితం చేస్తున్న ఒక తీవ్రమైన సమస్య వెనుక ఉన్న మానవీయ కోణాన్ని పోస్టర్ బలంగా చూపించింది. . ముంబై హైకోర్టు నేపథ్యంతో రూపొందించిన ఈ పోస్టర్‌లో, సాక్షుల బోనులో ఉంచిన పురుగుమందు సిలిండర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆహార కల్తీ అనే అత్యంత కీలకమైన సమస్యపై సాగే కోర్ట్‌రూమ్ డ్రామాకు ఇది సంకేతంగా కనిపిస్తోంది. ఈ చిత్రానికి చెట్టన్ డీకే దర్శకత్వం వహించగా, సాగర్ బి. షిండే కథ, స్క్రీన్‌ప్లే అందించి నిర్మిస్తున్నారు. జూలై 24, 2026న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది. భారత దేశంలో ప్రజారోగ్యానికి సంబంధించిన అత్యంత కీలకమైన, తరచూ నిర్లక్ష్యానికి గురయ్యే ఆహార కల్తీ సమస్యను ఈ చిత్రం ప్రధానాంశం. సాధారణ ప్రజలు ప్రతిరోజూ వినియోగించే ఆహార పదార్థాల వెనుక దాగి ఉన్న ప్రమాదాలను వెలుగులోకి తీసుకు రావడంతో పాటు, సమాజంలో అవగాహన పెంచే ప్రయత్నం చేయనుంది. దర్శకుడు చెట్టన్ డీకే మాట్లాడుతూ, "ఆహార కల్తీ కారణంగా కుటుంబ సభ్యులు, కావాల్సిన వారిని కోల్పోయిన ప్రతి భారతీయుడి కథే 'ది ఇండియా స్టోరీ'. మన సమాజంలో అత్యంత నిర్లక్ష్యానికి గురవుతున్నప్పటికీ అత్యంత తీవ్రమైన సమస్యల్లో ఆహార కల్తీ ఒకటి.



# సీతాకోక చిలుకలా డ్రాగన్ బ్యూటీ కయాదు లోహర్..

**డ్రాగన్ బ్యూటీ కయాదు లోహర్ ప్రస్తుతం నాని ది ప్యారడైజ్‌లో కనిపించనుంది. ఈ మూవీ ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ గ్రీన్ డ్రెస్‌లో ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ పిక్స్‌లో సీతాకోక చిలుకలా మరింత అందంగా కనిపించింది. ఈ ఫోటోలు మీరు కూడా చూసేయండి..**







# మొనాకో వేకేషన్‌లో లైగర్ భామ అనన్య పాండే..



**బాలీవుడ్ భామ అనన్య పాండే హాలీడే ట్రిప్ ఎంజాయ్ చేస్తోంది. ప్రస్తుతం మొనాకో వేకేషన్‌లో చిల్ అవుతోంది. ఈ ట్రిప్‌కు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. అవీ మీరు కూడా చూసేయండి...**



# అఖండ బ్యూటీ హాట్ లుక్స్.. హీటెక్కిస్తున్న ప్రగ్యా

ప్రగ్యా జైస్వాల్.. కంచె సినిమాతో తెలుగు ఆడియన్స్ మనసు దోచుకున్న హీరోయిన్. ఆ తర్వాత కూడా కొన్ని సినిమాలు చేసింది కానీ ఒక్కటి కూడా సక్సెస్ కాలేదు. ప్రగ్యా పర్సనల్ విషయానికి వస్తే.. 1991 జనవరి 12న జన్మించిన ఈమె ముందుగా కొన్ని యాడ్ ఫిల్మ్‌స్‌లో నటించింది. ప్రగ్యా జైస్వాల్ పూణెలోని సింబైసిస్ లా స్కూల్‌లో చదువుకుంది. కాలేజీలో అందాల పోటీల్లో పాల్గొని అక్కడ కూడా సత్తా చాటింది. 2014లో తెలుగు, తమిళ్ బైలింగ్వల్ 'విరాట్టు/ డేగ' సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో 2015లో క్రిష్ దర్శకత్వంలో తెరకెక్కిన వరుణ్ తేజ్ హీరోగా తెరకెక్కిన 'కంచె' సినిమాతో పరిచయమైంది. తొలి సినిమాతోనే బెస్ట్ ఫీమేల్ డెబ్యూ అవార్డు కైవసం చేసుకుంది.హిందీలో టిటూ MBA సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఇక ఈమె తెలుగులో కంచె తర్వాత చేసిన 'నక్షత్రం' (2017), మంచు విష్ణుతో చేసిన 'ఆచారి అమెరికా యాత్ర' సినిమాలు ఈమెకు సక్సెస్ ఇవ్వలేకపోయాయి. గత ఏడాది వచ్చిన 'డాకు మహారాజు' సినిమాలోనూ, అలాగే రీసెంట్‌గా వచ్చిన 'అఖండ2'లోనూ బాలయ్య సరసన నటించి బ్యాక్ టు బ్యాక్ హిట్లను తన ఖాతాలో వేసుకుంది.ఈ మూవీల మంచి విజయం సాధించినప్పటికీ ప్రగ్యాకు టాలీవుడ్‌లో కొత్త ఆఫర్లు పెద్దగా రాలేదు. ప్రస్తుతం చేతిలో ఎలాంటి ప్రాజెక్టులు లేకపోవడంతో తన పూర్తి ఫోకస్ సోషల్ మీడియాపై పెట్టింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com